# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక


అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 175 | సోమవారం 23-06-2025 | పేజీలు : 12 | వెల-3


## ఈనెల 29న కుప్పం పర్యటనకు
# సీఎం చంద్రబాబు



2లో




జగన్ కాన్వాయ్ లో ప్రమాదం

జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి

ప్రశ్నల వర్షం కురిపించిన షర్మిల

కారు కింద ఒక వ్యక్తి పడ్డారన్న స్పృహ లేకుండా

కాన్వాయ్ కొనసాగడం ఏంటి అంటూ ఫైర్

2లో

## ఇదేం రాజకీయం ?
## ఇదెక్కడి రాక్షస ఆనందం ?

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి సమీపంలోని రెంటపాళ్ల పర్యటన వెళ్లే క్రమంలో ఆయన కారు కింద వ ృద్ధుడు సింగయ్య పడిన ద ృశ్యాల తాలుకు వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం అమరావతిలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్ల సమావేశంలో స్పందించారు. వైఎస్ జగన్ రెడ్డి వాహనం కింద పడి సింగయ్య నలిగిపోయిన ద ృశ్యాలు భయానకంగా ఉన్నాయన్నారు. ఈ ఘటన ఒళ్లు గగుర్పొడిచేలా ఉందని తెలిపారు. కారు కింద ఒక వ్యక్తి పడ్డారన్న సోయి సైతం లేకుండా కాన్వాయ్ కొనసాగడం ఏంటి ? అంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. వంద మందికి పర్మిషన్ ఇస్తే వేల మంది ముందు సైడ్ బోర్డు మీద నిలబడి వైఎస్ జగన్ చేతులూపడం ఏమిటంటూ మండిపడ్డారు.ప్రజల ప్రాణాలు తీసే హక్కు మీకు ఎవరిచ్చారంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. బెట్టింగ్‌లో ఓడిపోయి సూసైడ్ చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి ఇద్దరిని బలి ఇస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం? అంటూ వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. మీ ఉనికి కోసం జనాలను టైర్ల కింద తొక్కుకుంటూ పోతారా? అంటూ వైఎస్ జగన్‌ను ఆమె నిలదీశారు. ప్రజల ప్రాణాల మీద శవ రాజకీయాలు చేస్తారా? అంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా? అన్నారు. ఇది పూర్తిగా వైఎస్ జగన్ బాధ్యతరాహిత్యానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. బలప్రదర్శన చేసి సింగయ్య మ ృతికి కారణమైన జగన్‌తోపాటు వంద మందికి అనుమతి ఇచ్చి వేల మందితో వచ్చినా దగ్గరుండి మరి




# ఏడాది పాలనపై
## రేపు కూటమి ప్రభుత్వం సమావేశం.

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి సందర్భంగా రేపు ప్రత్యేక కార్యక్రమం

'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో అమరావతిలో సమావేశం

కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు

2లో

ఏడాది సంక్షేమం, అభివృద్ధిపై సమీక్ష, భవిష్యత్ లక్ష్యాలపై చర్చ

సమావేశం అనంతరం అందరితో విందు

## మురుగన్ నేలపై అడుగుపెట్టిన
# పవన్ కళ్యాణ్

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మధురైకి పయనం

'మురుగ భక్తర్గళ్ మానాడు'లో పాల్గొనేందుకు తమిళనాడుకు

ఈరోజు సాయంత్రం జరగనున్న ఆధ్యాత్మిక సదస్సు

లక్షలాదిగా తరలిరానున్న సుబ్రమణ్యస్వామి భక్తులు

మీనాక్షి అమ్మవారి ఆలయ నగరం మధురైలో కార్యక్రమం

2లో

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తమిళనాడు రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. మధురై నగరంలో ఈరోజు (ఆదివారం) సాయంత్రం జరగనున్న 'మురుగ భక్తర్గళ్ మానాడు' (మురుగన్ భక్తుల మహాసభ)లో పాల్గొనేందుకు ఆయన కొద్దిసేపటి క్రితం మధురై విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది సుబ్రమణ్యస్వామి (మురుగన్) భక్తులు హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. మురుగన్ కు అత్యంత ప్రీతిపాత్రమైన క్షేత్రాలున్న తమిళనాడులో, ప్రఖ్యాత మీనాక్షి అమ్మవారు కొలువై ఉన్న చారిత్రక మధురై నగరం ఈ సదస్సుకు వేదికైంది.



# ఏడాది పాలనపై రేపు కూటమి ప్రభుత్వం సమావేశం

ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం తమ తొలి ఏడాది పాలనపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రేపు (జూన్ 23) అమరావతిలో కీలక సమావేశం జరగనుంది. పాలనాపరమైన అంశాలు, సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు. 26 జిల్లాల నుంచి హాజరయ్యే అధికారులతో సమావేశం ముగిసిన అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు అందరితో కలిసి అక్కడే ఏర్పాటు చేసిన విందులో పాల్గొంటారు. వాస్తవానికి, కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న జూన్ 12వ తేదీనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తొలుత భావించారు. అయితే, అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఘోర విమాన ప్రమాదం కారణంగా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది. ఇప్పుడు, రేపటి సమావేశంలో గత ఏడాది కాలంలో చేపట్టిన పాలనా సంస్కరణలు, తీసుకొచ్చిన మార్పులు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని ప్రభుత్వం సమగ్రంగా సమీక్షించుకోనుంది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధిపతులు (హెచ్ఓడీలు), ప్రభుత్వ కార్యదర్శులు, మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారు. తొలి ఏడాది సాధించిన ప్రగతిని వివరిస్తూ, రెండో ఏడాదిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు. రాబోయే నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు, అభివృద్ధి లక్ష్యాలను ఎలా సాధించాలనే అంశంపై కూలంకషంగా చర్చించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎదురైన ఆర్థిక, పాలనాపరమైన సవాళ్లను అధిగమించి, రాష్ట్రాన్ని పునర్నిర్మాణ పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. స్వల్పకాలిక అభివృద్ధి లక్ష్యాలతో పాటు, 'వికసిత ఆంధ్రప్రదేశ్' సాధన కోసం 'స్వరా?ంధ్ర ఏ2047' వంటి దీర్ఘకాలిక ప్రణాళికలను కూడా ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించడం, 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి కీలక అంశాలపై ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

# వానా.. నీ జాడ ఎక్కడ?

**ముందస్తు వర్షాలు కురియడంతో రైతులు ఆనం దపడ్డారు. ఈ ఏడాది రుతుపవనాలు మే నెలలోనే రావడంతో రైతులు ఖరీఫ్ సాగు మొదలు పెట్టారు.**

**వానా.. నీ జాడ ఎక్కడ?**

**నందికొట్కూరు- అల్లూరు మార్గంలో ఎండుతున్న మొక్కజొన్నపైరు**

**ముందస్తు వర్షాలతో పంటలను సాగుచేసిన రైతులు**

**ముఖం చాటేసిన రుతుపవనాలు**

**ఎండుతున్న పంటలు**

ముందస్తు వర్షాలు కురియడంతో రైతులు ఆనం దపడ్డారు. ఈ ఏడాది రుతుపవనాలు మే నెలలోనే రావడంతో రైతులు ఖరీఫ్ సాగు మొదలు పెట్టారు. తీరా వర్షాలు కురకవపోవడంతో పంటలు ఎండుతు న్నాయి. నియోజకవర్గంలో మొక్కజొన్న, పత్తి సాగు చేశారు. విత్తనం వేసి 15 రోజులు అవుతున్నా చినుకు జాడ లేదు. దీంతో మొక్కజొన్న, పత్తి మొలకలు ఎండిపోతున్నాయి. దీనికితోడు వేడిగాలులు వీస్తుండటంతో మొక్కలు ఎండుతున్నాయి. మరో రెండు రోజుల్లో వర్షం కురవకపోతే మొక్కజొన్నను దున్నేయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

మొక్కజొన్న సాగు ఖర్చు(ఎకరాకు) సేద్యం : 6,000

విత్తనాలు: 5,400(మూడు ప్యాకెట్లు) కూలీలు: 3,000

కలుపు నివారణ: 1,500 ఎరువులు, పురుగుమందులు : 10,000 కోత, నూర్పిడి: రూ.5,000

**పెరిగిన పెట్టుబడి..** ఏటా పెట్టుబడి పెరిగిపోవడంతో రైతుకు తలకు మించిన భారంగా మారింది. విత్తనాలు, ఎరువుల ధరలు, కూలీల ఖర్చులు తడిసి మోపెడవు తున్నాయి. ప్రభుత్వం అన్నదాత సుఖీభవ జమ చేస్తున్నా అవి సరిపోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మొక్కజొన్నకు ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, తీరా దిగుబడి అంతంత మాత్రంగానే వస్తుండటంతో నష్టపోవలసి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.



# నిన్ను కన్న తల్లిలాంటి పార్టీని మరచిపోయి సవాల్ చేస్తావా!

**నీకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకో!**

**ఖబర్దార్ కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రిని, మంత్రివర్యులు-సీతక్క గురించి తప్పుగా మాట్లాడితే నాలుక కోస్తాం**

**బెదిరించి గెలిచిన నీవు ప్రజా నాయకులను విమర్శిస్తావా**

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు-వంగ.రవి యాదవ్**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 22 :** నిన్న ముఖ్యమంత్రి మరియు మంత్రి-సీతక్క పై అనుచితవ్యాఖ్యలు చేసిన-పాడి(పాడు).కౌశిక్ రెడ్డికి బహిరంగ సమావేశం ఏర్పాటుచేసి సవాల్ విసిరిన జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు-వంగ.రవి యాదవ్ ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ,,ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి నీలాగా మందుడబ్బాలు పట్టుకుని వచ్చి మీడియా ముందు కూర్చొని నన్ను గెలిపించకపోతే నేను నా కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకుంటాను అని బెదిరించి గెలిచిన నీకే అంత ఉంటే,ప్రజల మధ్య నుంచి వచ్చి,ప్రజాక్షేత్రంలో గెలిచిన వారిపై అనుచితవ్యాఖ్యలను చేయటం సరైనది కాదు



**నీ బుద్ధి మార్చుకో కౌశిక్ రెడ్డి,,** కన్న తల్లిలాంటి పార్టీని కడుపు మీద తన్నిన నీచిడివి,నీవా ముఖ్యమంత్రి,మంత్రిని గార్లు విమర్శిస్తున్నావు.మీ %దీ=వా%(బ్రోకర్ల రాష్ట్ర సమితి)లో ఉన్నటువంటి నీచపు రాజకీయాలు,మా కాంగ్రెస్ పార్టీలో ఉండవు.దొంగ రాజకీయం,తప్పుడు లెక్కలు,దొంగ హామీలు-3 ఎకరాల భూమి,దళిత ముఖ్యమంత్రి,దళితబంధు,ఇలాంటి ఎన్నో హామీలు సరిగ్గా అమలే కాలే.కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఉచితబస్సు ప్రయాణం,500 కి గ్యాస్,200 యూనిట్లు కరెంట్ ఫ్రీ,రైతురుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు,దళితులకు అగ్రస్థానం కల్పించింది.ల్యాండ్ మాఫియా,సాండ్ మాఫియా లాంటి ఎన్నో అరాచకాలు,ఇలాంటి ఎన్నో పథకాలు అమలులో ఉండగా మా నాయకులను,మా ప్రభుత్వాన్ని వినర్శిస్తావా! కాబట్టి,నోరు అదుపులో పెట్టుకుని ఉండు కౌశిక్ రెడ్డి.లేకపోతె,పరిణామాలు తీవ్రంగా ఉంటాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న,ములుగు మండల అధ్యక్షులు-చాంద్.పాషా, బిసి అధ్యక్షులు-పొడాల.ఓం ప్రకాష్,మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు-కంబాల.రవి,జిల్లా కార్యదర్శి-యాస%శీ%. రవికుమార్, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్-నల్లెల.భరత్ కుమార్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు-షకీల్,ఎస్ఎస్సి జిల్లా ఉపాధ్యక్షులు-బోడ.రఘు,జిల్లా బీసీ సెల్ కోశాధికారి-ఓడ.రఘు,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి-ఓరుగంటి.అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు-జాఫర్.సారన్న,బొంతల.వేణు,అభినవ్

# బీజేపీ సభ్యత్వంలో కొత్త మైలురాయి... 14 కోట్లు దాటిన సంఖ్య

**14 కోట్ల మార్కును దాటిన బీజేపీ ప్రాథమిక సభ్యుల సంఖ్య**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ వెల్లడి**

**గతేడాది అక్టోబర్ 16న ప్రధాని మోదీ తొలి క్రియాశీలక సభ్యుడిగా చేరిక**

**బూత్ స్థాయి కార్యకలాపాల వల్లే ఈ ఘనత సాధ్యమైందన్న సంతోష్**

**క్రియాశీలక సభ్యుడిగా మారాలంటే కనీసం 50 మందిని చేర్పించాలన్న నిబంధన**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. పార్టీ ప్రాథమిక సభ్యుల సంఖ్య 14 కోట్లు దాటినట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ప్రకటించారు. ఈ ఘనత సాధించడం వెనుక బూత్ స్థాయి కార్యకర్తల కృషి ఎంతో ఉందని ఆయన కొనియాడారు. ఈ విషయంపై బీఎల్ సంతోష్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ "భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వం 14 కోట్ల మార్కును దాటింది. ఇది గొప్ప విజయం. ప్రతి బూత్ స్థాయి కార్యకర్త కృషి అమోఘం. మేము భారీ ప్రచార కార్యక్రమాలను నిలిపివేసినప్పటికీ, బూత్ స్థాయి కార్యకలాపాల ద్వారా 14 కోట్ల సభ్యత్వ మార్కును దాటగలిగాం," అని తెలిపారు. గత ఏడాది అక్టోబర్ 16న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్టీ దేశవ్యాప్త 'యాక్టివ్ సభ్యత్వ ప్రచారం'లో తొలి క్రియాశీల సభ్యుడిగా చేరిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమం, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, జాతీయ సభ్యత్వ ప్రచార కన్వీనర్ వినోద్ తావ్డే సమక్షంలో జరిగింది. ఇది పార్టీ చేపట్టిన 'సంఘటన్ పర్వ్ సభ్యత్వ ప్రచారం-2024'లో తదుపరి దశగా ప్రారంభమైంది. ఆ సమయంలో ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను ఎక్స్‌లో పంచుకుంటూ, బీజేపీలో తొలి యాక్టివ్ సభ్యుడిగా చేరడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. క్రియాశీల సభ్యుడు కావడానికి ఉండాల్సిన అర్హతలను కూడా ప్రధాని మోదీ వివరించారు. "ఒక కార్యకర్త యాక్టివ్ సభ్యుడిగా అర్హత సాధించాలంటే ఒక బూత్ లేదా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కనీసం 50 మంది కొత్త సభ్యులను నమోదు చేయించాలి. దీనివల్ల వారు మండల కమిటీ, పార్టీలో ఉన్నత స్థాయి పదవులకు పోటీ చేయడానికి అర్హులవుతారు. భవిష్యత్తులో పార్టీకి వివిధ హోదాల్లో సేవలందించేందుకు ఈ కార్యకర్తలకు విస్తృత అవకాశాలు కల్పిస్తాం" అని ప్రధాని తెలిపారు. బీజేపీ జాతీయ సభ్యత్వ ప్రచారాన్ని తొలుత గత ఏడాది సెప్టెంబర్ 2న పార్టీ కేంద్ర కార్యాలయ విస్తరణ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రారంభించారు. 'సంఘటన్ పర్వ్ సభ్యత్వ ప్రచారం-2024' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో 2024 అక్టోబర్ 15 నాటికి సభ్యుల సంఖ్య తొమ్మిది కోట్లు దాటింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే బీజేపీ రెండు కోట్ల మంది సభ్యులను కలిగి ఉన్నట్లు ఆ పార్టీ పేర్కొంది. సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదటి, రెండవ దశలు ముగియడంతో పార్టీ క్రియాశీల సభ్యత్వ సంఖ్యను మరింత పెంచే లక్ష్యంతో మూడవ దశ ప్రారంభమైంది.




# ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం ?

చోద్యం చూసిన కూటమి ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాల్సి ఉందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పర్మిషన్‌కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారని సందేహం వ్యక్తం చేశారు. వారు ఎందుకు ప్రేక్షక పాత్ర వహించారని ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఎందుకు నిద్రపుచ్చారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడితే.. ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? అంటూ ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌస్ అరెస్ట్‌లు చేస్తారన్నారన్నారు. అలాగే తమ పార్టీ చేసే దీక్షలను భగ్నం చేస్తారని.. ఆ క్రమంలో ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారని వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు వైఎస్ జగన్ ఏం సమాధానం ఇస్తారన్నారు. ఈ అంశంపై కూటమి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది.. ఏం చర్యలు తీసుకొంటున్నారంటూ వారికి వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు.

## మురుగన్ నేలపై అడుగుపెట్టిన పవన్ కల్యాణ్

సనాతన ధర్మ పరిరక్షకుడిగా పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, మురుగన్ కొలువైన పవిత్ర భూమిపై ఆయన అడుగుపెట్టారని ఈ కార్యక్రమ నిర్వాహకులు మరియు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఆయన రాక సందర్భంగా విమానాశ్రయంలో పలువురు అభిమానులు, జనసేన కార్యకర్తలు స్వాగతం పలికినట్లు సమాచారం. ఈ సాయంత్రం జరిగే సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించే అవకాశం ఉంది.

## ఈనెల 29న కుప్పం పర్యటనకు సీఎం చంద్రబాబు

**అమరావతి చీఫ్ బ్యూరో 22 పల్లె వెలుగు** ఏపీ సిఎం చంద్రబాబు ఈనెల 29న కుప్పంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో శాంతిపురం(ఎం) కడపల్లె పరిసరాల్లో హెలిప్యాడ్ ఏర్పాటుకు అధికారులు స్థలాన్ని పరిశీలిస్తున్నారు. అక్కడ జరిగే రాజకీయ కార్యక్రమంలో సిఎం పాల్గొంటారని సమాచారం. ఏవైనా అధికారిక కార్యక్రమాలు ఉన్నాయా అనే దానిపై వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల కడపల్లె పంచాయతీ పరిధిలోని శివపురం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు గృహప్రవేశం చేసిన సంగతి తెలిసిందే.

# దుష్టశక్తులను తరిమికొడదాం

**హిందూ మతాన్ని విమర్శిస్తూ.. హేళనగా మాట్లాడుతున్నారు**

**హిందువులంతా ఏకమైతే నాస్తికవాదులు పత్తాలేకుండా పోతారు**

**మురుగన్ భక్తుల మహానాడులో డిప్యూటీ సీఎం పవన్ పిలుపు**



హిందూమతాన్ని, హిందూ దేవుళ్లను విమర్శిస్తూ, హేళనగా మాట్లాడమే లౌకికవాదంగాప్రకటించుకునే దుష్టశక్తులను పారదోలేందుకు హిందువులంతా సమైక్యంగా పోరాడాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. తమిళనాడులోని మదురైలో హిందూ మున్నని, ఆర్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మురుగన్ భక్తుల మహానాడులో ఆయన పాల్గొన్నారు. వేదికపై ఆశీనులైన ఆయన తమిళ సంప్రదాయాన్ని తలపించేలా ధోవతి, చొక్కా, ఆకుపచ్చ రంగు అంగవస్త్రం ధరించారు. తన ప్రసంగంలో స్పష్టమైన తమిళంలో మాట్లాడి, ఆకట్టుకున్నారు. హిందూ దేవుళ్లను పనిగట్టుకుని విమర్శించే నాస్తికవాదులు.. అరేబియా నుంచి దేశంలోకి దిగుమతి అయిన మతాలను గానీ, ఆ మతాలకు చెందిన దేవుళ్లను గానీ విమర్శించగలరా అని పవన్ నిలదీశారు. హిందువులు ఎప్పుడు సహనం పాటిస్తారని, ఆ సహనశీలురంతా ఒక్కటైతే నాస్తికవాదులంతా పత్తాలేకుండా పోతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా తమిళ సామెత 'సాధుమిరండాల్ కాదు కొల్లాదు' (సజ్జనుడికి, సహనశీలికి ఆగ్రహం వస్తే అతడిని ఆపడం ఎవరి తరం కాదు)ను ఆయన ఉటంకించారు. హిందువులంతా ఏకమైతే నాస్తికవాదులు, దేవుళ్లను విమర్శించి అధికారంలోకి వచ్చినవారు (డీఎంకే పాలకులు) అడ్రస్ లేకుండా పోతారని స్పష్టం చేశారు. 'రాజ్యాంగం భావప్రకటన స్వేఛ్ఛే కల్పించింది కదా అని నాస్తికవాదులు రెచ్చిపోతూ హిందూ దేవుళ్లను విమర్శిస్తున్నారు. మురుగన్ భక్తులు గానం చేసే స్కంధ షష్టి కవచాన్ని హేళన చేశారు. ఆధ్యాత్మిక పునాదులను కదిపేందుకు ప్రయత్నిస్తున్న వారి కుటిల యత్నాలు ఎన్నటికీ ఫలించవు. మురుగన్ భక్తులందరూ ఓ చూపు చూస్తే చాలు.. దేవుడిని తిట్టే వారంతా దేశం నుంచే పారిపోతారు. పరమ శివుడు మూడో కన్ను తెరిచిన పవిత్ర భూమి తమిళనాడే. అలాంటి చోట ఆధ్మాత్మిక భావాలకు, ప్రత్యేకించి హిందువుల మత విశ్వాసాలకు భంగం కలిగిస్తే భక్తులు చూస్తూ ఊరుకోరు' అని పవన్ హెచ్చరించారు. 'ఇల్లేమో దూరం, అంతటా గాఢాంధకారం, చేతిలో దీపం లేదు, దారంతా మిట్టాపల్లాలు, అయినా మనసులో ధైర్యం ఉంది. అది చాలు' అనే తెలుగు కవితకు అద్దం పట్టేలా తమిళ మహాకవి సుబ్రహ్మణ్య భారతి చెప్పినట్లు మురుగన్ భక్తులందరికీ 'అచ్చమిల్లై... అచ్చమిల్లై' (భయం లేదు.. భయం లేదు) అంటూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మతాచారాలపై దుమ్మెత్తి పోసేవారిపై సమైక్య ఉద్యమం చేపట్టేలా మహానాడులో తీర్మానం చేయాలని కోరారు. నాగుపాము బుస కొడితేనే చిట్టెలుకలు పారిపోతాయని, ఆ రీతిలో పరమేశ్వరుడి మెడలోని నాగుపాము బుస కొడితే నాస్తికవాదులనే ఎలుకలు సైతం పత్తా లేకుండా పోతాయన్న తిరుక్కురళ్ సూక్తిని ఆయన తమిళంలో వినిపించారు. నండ్రి, వణక్కమ్ (ధన్యవాదాలు, నమస్కారం) అంటూ పవన్ ప్రసంగాన్ని ముగించారు.

# ఏపీకి వర్ష సూచన



ఆంధ్రప్రదేశ్‌లో రాగల రెండు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర కోస్తా, యానాంలో ఈరోజు, రేపు అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. దక్షిణ కోస్తా, రాయలసీమలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గత 24 గంటల వ్యవధిలో శ్రీశైలంలో గరిష'ంగా 40 మి.మీ, రాజమహేంద్రవరంలో 30 మి.మీ, చిత్తూరులో 19 మి.మీ, అమలాపురంలో 18 మి.మీ, కంభం, కాకినాడలో 13 మి.మీ, యానాం, నెల్లూరులో 6.6 మి.మీ, తణుకులో 4.8 మి.మీ, బాపట్లలో 4.3 మి.మీ, కావలిలో 4 మి.మీ చొప్పున వర్షపాతం నమోదైంది.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటుకు నిర్లక్ష్యం తగదు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** బొమ్మల సత్రంలో గల డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహం వద్ద నంద్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ చాలా రోజుల నుంచి గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని అక్కడే ముసుకు తొలగించకుండా వారూ ఐదు సంవత్సరాల కాలాన్ని వ ృధా చేసి విగ్రహాల ఏర్పాటు చేయకుండానే వెళ్లిపోయిన అప్పటి యంత్రాంగ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు ఎన్నో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం ఒక నెల లోపల ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తో హామీ ఇప్పించి మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో భూమి పూజ నిర్వహించి మళ్లీ చలనం లేని విధంగా మళ్లీ మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, దీని మీద మంత్రి ఎంపీ స్పందించి నిర్లక్ష్యం జరగకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఒకవేళ విగ్రహ ఏర్పాటు చేపించలేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి కాంగ్రెస్ పార్టీ ముందుగా చొరవ తీసుకొని విగ్రహ ఏర్పాటుకు పునుకోవాల్సి వస్తుందని, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి విగ్రహము నెలకొల్పి ఆ విగ్రహాన్ని మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు నెరవేరలేదు కాంస్య విగ్రహాన్ని పరిశీలించడం జరిగింది. పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ ఎన్నో రోజుల నుంచి విగ్రహం ఏర్పాటుకు పోరాటాలు జరుగుతున్నప్పటికీ మొక్కుబడిగా వాగ్దానాలు ఇచ్చి మళ్లీ నిమ్మకు నోరు ఎత్తినట్టుగా అటు అధికారంలో ఉన్న నాయకులు ప్రభుత్వ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుపోవటం చాలా బాధాకరం అన్నారు. ఇదే వారి పార్టీ నాయకులకు అయి ఉంటే ఎప్పుడో ఏర్పాటు చేసే వాళ్ళు రాజ్యాంగం ఏర్పాటు చేసిన జాతిపిత రాజ్యాంగ రూపుకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు నిర్లక్ష్యం తగదు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, శ్రీశైలం నియోజకవర్గం కోఆర్డినేషన్ కన్వీనర్ జజరా రవిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు చాబోలి సలాం , బోయిలకుంట్ల సలీం, యూత్ కాంగ్రెస్ అంజి,మైనారిటీ నాయకులు హమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# చిలకలూరిపేట సిఐ పై చర్యలు తీసుకోవాలి

**-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్**

**-గిరిజన మహిళ పై సీఐ అనుచిత వ్యాఖ్యలు సరైనది కాదు**

**-సీఐపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విధుల నుంచి తొలగించాలి**

**-గిరిజనులు అంటే అంత చిన్న చూపా**

**నంద్యాల క్రైమ్. జూన్ 22 .పల్లె వెలుగు** ):చిలకలూరిపేట పట్టణంలో ఈనెల 15వ తారీఖున గిరిజన మహిళ శిరీష బాయి పట్ల పట్టణ సీఐ ప్రవర్తించిన తీరుపై మన స్థాపం చెంది, ఆత్మ హత్యయత్నానికి పాల్పడిన శిరీష బాయికి మద్దతుగా గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మద్దతు తెలుపుతూ అసభ్యకరంగా ప్రవర్తించిన సిఐ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రాజు నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని జిపిఎస్ కార్యాలయం నుండి ఆయన ఒక ప్రకటన ద్వారా మీడియాకు తెలియజేశారు. రాజు నాయక్ మాట్లాడుతూ శిరీషభాయి 15వ తారీఖు సుగాలి కాలనీకి చెందిన గిరిజన మార్టులో పని చేస్తోందనీ, బాలిక పట్టణంలోని విశాల్ బాలికకు అక్కడ షాపింగ్ చేయడానికి వచ్చిన వ్యక్తులకు మధ్య స్టేషన్ వరకు దారి తీసిందని జరిగిన ఘర్షణ పోలీస్ తెలిపారు. ఈ విషయంపై శిరీష బాయికి, పోలీసులకు మధ్య జరిగిన సంభాషణలో టౌన్ సిఐ కలగ జేసుకొని తన పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వ్యక్తిగతంగా దూషిస్తూ అవమానం చేశారని చెప్పారు. శిరీష కు జరిగిన అవమానం కాదని, యావత్ గిరిజన సమాజంపై జరిగిన అవమానంగా భావి స్తున్నామని అన్నారు. ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి న్యాయ విచారణ జరిపించి దురుసుగా ప్రవర్తించిన పోలీసు అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితురాలికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు చేసే పోరాటాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చ రించారు.



# శాంతి భద్రతల కోసమే కార్డన్ సెర్చ్.





**ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**

**మహానంది పల్లె వెలుగు** శాంతి భద్రతల పరిరక్షణ కోసం కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించినట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున మహానంది మండలం బొల్లవరం గ్రామంలో అనుమానితులు, నేర చరిత్ర గల పలు ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో శాంతి భద్రతల కోసం కార్డన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రజల, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యమని ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు జోలికి వెళ్లకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో శాంతి నెలకొన్నప్పుడే అభివ ృద్ధి సాధ్యపడుతుందన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు,గంజాయి మాదకద్రవ్యల వాడకం వల్ల జరిగే అనర్థాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీసులు, నంద్యాల స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. జూన్ 22 .పల్లె వెలుగు** ఈ నెల 23వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు దరఖాస్తుల ప్రస్తుత సమాచారాన్ని వెబ్సైట్ లో తెలుసుకోవడంతో పాటు తమ అర్జీలను కూడ నమోదు చేసుకోవచ్చన్నారు. అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని... ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జూలై 1 నుంచి ఈ వాహనాలకు పెట్రోలు, డీజిల్ బంద్

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం మరో కీలక నిర?యం తీసుకుంది. కాలం చెల్లిన (ఎండ్-ఆఫ్-లైఫ్) వాహనాలకు ఇంధనం నింపడాన్ని నిషేధిస్తూ కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ (సీఏక్యూఎం) ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త నిబంధన జూలై 1 నుంచి అమల్లోకి రానుంది. దీని ప్రకారం 10 సంవత్సరాలు దాటిన డీజిల్ వాహనాలకు, 15 సంవత్సరాలు దాటిన పెట్రోల్ వాహనాలకు ఢిల్లీలోని ఏ ఇంధన కేంద్రంలోనూ ఫ్యూయల్ నింపరు. కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా ఈ కఠిన నిబంధనను అమలు చేయనున్నారు. ఇందుకోసం ఢిల్లీ వ్యాప్తంగా ఉన్న ఇంధన కేంద్రాల వద్ద ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్పీఆర్) కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే 500 ఇంధన కేంద్రాలలో 500 ఏఎన్పీఆర్ కెమెరాలను అమర్చారు. ఈ వ్యవస్థ ద్వారా ఇప్పటివరకు 3.63 కోట్ల వాహనాలను స్క్రీన్ చేయగా, సుమారు 5 లక్షల కాలం చెల్లిన వాహనాలను గుర్తించారు. అంతేకాకుండా, 29.52 లక్షల వాహనాలు తమ పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్లను (పీయూసీసీ) పునరుద్ధరించుకున్నాయి. నిబంధనలు ఉల్లంఘించినవారికి మొత్తం రూ. 168 కోట్ల విలువైన చలాన్లు జారీ చేశారు.

ఈ నిబంధనల అమలును మరింత పటిష్ఠం చేసేందుకు ఢిల్లీ రవాణా శాఖ 100 ప్రత్యేక బ ృందాలను రంగంలోకి దించింది. ఈ బ ృందాలు వాహనాల డేటాను పర్యవేక్షిస్తూ, నిబంధనలు పాటించని వాహనాలు ఎక్కువగా వస్తున్న ఇంధన కేంద్రాలను గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటాయి. ఈ మార్గదర్శకాలను ఢిల్లీతో పాటు ఇతర ఎన్సీఆర్ నగరాలైన గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్లలో నవంబర్ 1 నుంచి అమలు చేయనున్నారు. మిగిలిన ఎన్సీఆర్ ప్రాంతాల్లో ఏప్రిల్ 2026 నుంచి ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఈ చర్యల ద్వారా ఢిల్లీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వాయు కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

# "మిట్నాలకు చెందిన వికలాంగ సోదరుడికి 71,352 రుపాయల చెక్కును అందజేసిన ఎన్ ఎం డి ఫిరోజ్".



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల నియోజకవర్గంలోని మిట్నాల గ్రామానికి చెందిన వేమూరి భాస్కర రావు షుగర్ తీవ్రత కారణంగా ఒక కాలిని తొలగించాల్సి వచ్చింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ మంత్రి, నంద్యాల శాసనసభ్యులు ఎన్ ఎం డి ఫరూక్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ?71,352 చెక్కును మంజూరు చేయించారు. ఈ చెక్కును తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ స్వయంగా అందజేశారు. అలాగే వికలాంగ పింఛన్ మంజూరు, అవసరమైన సహాయక పరికరాల పంపిణీపై హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాస్కర రావు మరియు వారి సతీమణి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే ఎన్ ఎం డి ఫరూక్ , మరియు ఎన్ ఎం డి ఫిరోజ్ కి క ృతజ్ఞతలు తెలిపారు.

# జూన్ 23 వ తేదీన జిల్లా పోలీసు కార్యాలయంలో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ )కార్యక్రమం తాత్కలిక రద్దు.

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.**



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జూన్ 23 వ తేదీ సోమవారం జరగవలసిన" ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి జి ఆర్ ఎస్)కార్యక్రమము"ను కొన్ని అనివార్య కారణాలవల్ల తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం( జూన్ 30 వ తేది ) నుండి జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# డాక్టర్ రవికృష్ణకు లయన్స్ క్లబ్ ఆత్మీయ సత్కారం.

**నంద్యాలకు డాక్టర్ రవి కృష్ణ సేవలు వెల కట్ట లేనివి లయన్స్ క్లబ్.**

**సామాజిక సేవలు నిరంతరం కొనసాగిస్తాం. డాక్టర్ రవి కృష్ణ**



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక మధుమణి సమావేశ భవనంలో ఆదివారం నంద్యాల లయన్స్ క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశం లో డాక్టర్ రవి క ృష?కు సభ్యులు ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో, డాక్టర్ రవి క ృష? గత మూడు దశాబ్దాలుగా చేస్తున్న వివిధ సామాజిక, సాంస్కృతిక, క్రీడా సేవలను అభినందిస్తూ, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి కందుకూరి రంగస్థల పురస్కారం మరియు ఐఎంఏ జాతీయ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు గజ మాల, తలపాగా,శాలువలు,జ్ఞాపికలు అందించి ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ సంస్థల మాజీ చైర్మన్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు భవనాసి నాగ మహేష్ , కళారాధన ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్ , కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్ , లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రవి క ృష? గత 30 సంవత్సరాలుగా వైద్యునిగా విశిష్ట సేవలు అందించడమే కాకుండా కళారాధన ద్వారా కళా సాంస్కృతిక సేవలు, లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక సేవలు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా దివ్యాంగుల సేవా కార్యక్రమాలు, ఐఎంఏ ద్వారా వైద్య శిబిరాలు, పలు క్రీడా సంఘాల ద్వారా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ నంద్యాలకు,నంద్యాల ప్రజలకు చేసిన సేవలు వెలకట్ట లేనివన్నారు. సామాజిక, సంక్షేమ సేవా కార్యక్రమాలలో అవిశ్రాంతంగా అలుపెరుగని రీతిలో నిరంతరం చేస్తున్న క ృషి విశిష్టమైనదన్నారు. గతంలో కూడా డాక్టర్ రవి క ృష? సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం, కళారత్న హంస పురస్కారాలు అందించిన విషయం గుర్తు చేసుకున్నారు. రవి క ృష? సేవలను గుర్తించి అవార్డులు అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి లయన్స్ క్లబ్ ధన్యవాదాలు తెలియజేసింది. డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ తన కళారంగ,సామాజిక సేవలు, క్రీడా కార్యక్రమాలు,దివ్యాంగుల సేవలను నిరంతరం కొనసాగిస్తానని ప్రకటించారు. లయన్స్ క్లబ్ సభ్యునిగా 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నానని,సభ్యులు అందించిన ఆత్మీయ సత్కారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ సేవా సంస్థల మాజీ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్, సూరన సరస్వత సంఘం అధ్యక్షులు సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షావలి రెడ్డి, బవిరిసెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, కసెట్టి వేణు మాధవ్, రవి ప్రకాష్, ఆంజనేయులు గుప్తా, బైసాని రమేష్, ,కూర ప్రసాద్, పోసిన సుబ్బారావు, రైల్వే రామన్న, వెంకటేశ్వర్లు,రావుస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య, శ్రీరామ డిజిటల్స్ చంద్రమోహన్, బాబురావు, ఇమ్మడి రామక ృష?డు, రాహుల్ గ్రాఫిక్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి, శివకుమార్ రెడ్డి, ఆడిటర్ వంక దారి భరత్ సోమేసుల నాగరాజు, తోట శ్రీనివాస్, కిషోర్, పవన్, మేడ చంద్రశేఖర్, రత్న కుమార్, రాజ్ పవన్, మనోజ్, వీరాంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు ప్రత్యేక చర్యలు





## – చెడు నడత కలిగిన షీట్ హోల్డర్స్ కు కౌన్సిలింగ్.

**పల్లె వెలుగు నంద్యాల.** జిల్లాలో నేరాల నివారణకు, చెడు నడత కలిగిన వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, మరియు సమాజంలో శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

**ఈ చర్యలలో భాగంగా,** జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే రౌడీలు, డీసీలు, కేడి, మరియు సస్పెక్ట్ షీట్ హోల్డర్స్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ కౌన్సిలింగ్‌లో వారికి సత్ప్రవర్తన మరియు చట్టపరమైన జీవన విధానాన్ని అవలంబించాలనే సందేశం అందజేశారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. మరలా మరలా నేరాలను పునరావృతం చేసే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. చెడు నడత కలిగిన వారి యొక్క ప్రవర్తనలో మార్పు వచ్చేలా చేయడమే కాకుండా, భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలను అందించాలని వారికి అవగాహన కల్పించారు. "ఇప్పటి వరకు నేర చరిత్ర గల వ్యక్తులు ఇకపై సమాజంలో మంచి పౌరులుగా మారాలని, న్యాయబద్ధమైన జీవన మార్గాన్ని అవలంబించాలని కోరారు. గతంలో చేసిన తప్పులను మరచి, భవిష్యత్తులో శాంతియుతంగా జీవించాలని సూచించారు. నిరంతరం నిఘా కొనసాగించబడుతుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని." హెచ్చరించారు. అలాగే, జిల్లా పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి తమ బాధ్యతలను వివరించి, నేర నిరోధానికి అవసరమైన చర్యలను వివరిస్తూ వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# శ్రీ పూదోట లింగావదూత గారి ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల మండల పరిధిలోని స్థానిక కానాల గ్రామంలో వెలసిన శ్రీ పూదోట లింగావదూత మఠం లో ఉన్న ధ్యాన కేంద్రం నందు జరిగిన ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం భక్తాదులకు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమాని ముఖ్య అతిథి ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో బాల మద్దిలేటి , అడ్వకేట్ పిట్టల హనీఫ్ , అడ్వకేట్ పీడీహెచ్ బాబు , నీటి సంఘం చైర్మన్ తోట జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండలంలోని 10 గ్రామల కమిటీలు ఏర్పాటు చేసిన

# వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ





**ఎమ్మిగనూరు,పల్లె వెలుగు జూన్ 22** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు పార్టీ సీనియర్ నాయకురాలు బుట్టా రేణుక మార్గదర్శనంలో, ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జూన్ 22న ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నందవరం మండల పరిధిలోని పది గ్రామాల్లో గ్రామ కమిటీలను అధికారికంగా నియమించటం జరిగింది. గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడమే ఈ కమిటీల ఏర్పాటు లక్ష్యం. ఆయా గ్రామాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, ప్రజలతో నేరుగా మమేకమయ్యే కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించారు. పెద్దకొత్తిలికి గ్రామంలో అధ్యక్షుడిగా %%. నాగేంద్ర, ప్రధాన కార్యదర్శులుగా %+%. విజయ్ కుమార్, %ా%. నరసప్ప, %ఙ%. పరుశరాముడు, %+%. కోనప్పలు ఎంపికయ్యారు. కార్యదర్శులుగా జి. వీరేష్, %ా%. మౌలాలి, %ా%. బాబు, దేరేస్ లు బాధ్యతలు స్వీకరించారు. చిన్నకొత్తిలి గ్రామానికి అధ్యక్షుడిగా %ఖ%. బద్రి, ప్రధాన కార్యదర్శులుగా %ఖ%. మల్లయ్య, %ా%. తముష్, %ఖ%. ఈరుకుందు, %ఖ%. వెంకటేష్ లు నియమితులయ్యారు. కార్యదర్శులుగా %ఖ%. నారేష్, %ఖ%. రాముడు, %ఖ%. వీరేష్ సేవలందించనున్నారు. గంగవరం గ్రామ కమిటీలో అధ్యక్షుడిగా %+%. జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా %ఖ%. రాజశేఖర్ రెడ్డి, %ఖ%. ప్రమోద్ రెడ్డి, %దీ%. రామా, %+%. ప్రతాప్ రెడ్డి లు బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా %దీ%. రాముడు, %ా%. ఖాజావలి, %%. నరసింహులు, %%. దేవరాజు లు పనిచేయనున్నారు. మిట్టసోమాపురం గ్రామంలో అధ్యక్షుడిగా బెస్త బోజన్న, ప్రధాన కార్యదర్శులుగా బెస్త చిన్నరాముడు, %దీ%. బోయ రాముడు, బెస్త బోజన్న, బెస్త ఈరన్న లు నియమించబడ్డారు. కార్యదర్శులుగా బెస్త కొండన్న, %ా%. స్వామిదాసు, %ా%. యాకోబు, బెస్త చిన్నలింగన్న లు నియమితులయ్యారు. రాయచోటి గ్రామానికి అధ్యక్షుడిగా %%. నరసింహులు, ప్రధాన కార్యదర్శులుగా %దీ%. రామాంజనేయులు, %వీ%. ప్రభాకర్, %వీ%. సతీష్, %%. నారాయణ లు బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా %%. లక్ష్మన్న, %దీ%. రాజశేఖర్, %ఖ%. పెద్దయ్య, %దీ%. పెద్ద హనుమన్న లు కార్యాచరణ చేపట్టనున్నారు. గురుజాల గ్రామానికి అధ్యక్షుడిగా %ఖ%. ఈశ్వరరెడ్డి ఎంపికవ్వగా, ప్రధాన కార్యదర్శులుగా %+%. నరసింహారెడ్డి, %దీ%. రాముడు, %ఖ%. శంకరన్న, %ఖ%. భీముడు లు ఎంపికయ్యారు. కార్యదర్శులుగా %ఖ%. రాముడు, నాగన్న, దానము లు వ్యవహరించనున్నారు. కనకవీడు పేట గ్రామ కమిటీలో అధ్యక్షుడిగా మునిరెడ్డి రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా బోయ (చదువు) వీరేష్, కురువ ఈరన్న, ఎరుర్ రామన్న గౌడ్, వడ్డే శాంతమూర్తి లు బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శులుగా బోయ జీను నాగేష్, నడిపి కోసిగి ఈరన్న, బోయ (డ్రైవరు) రామప్ప, బోయ మేకల మారెప్ప లు నియమితులయ్యారు. టి. సోమలగూడూర్ గ్రామానికి అధ్యక్షుడిగా చిరు చైతన్య రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా బోయ నాగరాజు, కురువ వీరేష్, నజీర్ బాషా, మాదిగ నరసింహులు లు ఎంపికయ్యారు. కార్యదర్శులుగా బోయ లక్ష్మన్న, సురేంద్ర (తెలుగు), చాకలి నాగరాజు, నడిపి జాను, యన్ వీరేష్, కుమ్మరి యం దేవరాజు లు బాధ్యతలు చేపట్టనున్నారు. పొనకల్ దిన్నె గ్రామానికి అధ్యక్షుడిగా గొల్ల వీరేష్, ప్రధాన కార్యదర్శులుగా గొల్ల వెంకటేష్, చాకలి రాజన్న, రెడ్డి విశ్వనాథరెడ్డి. రుక్మాంగథరెడ్డి లు నియమితులయ్యారు. కార్యదర్శులుగా ప్రేమర పెతూరు, మాల ఈరన్న, అవుకు శరన్న, షేక్ మహ్మద్ హుస్సేన్ లు కమిటీ సభ్యులుగా వ్యవహరించనున్నారు. అయ్యాళహాంపురం కొట్టాల గ్రామ కమిటీలో అధ్యక్షుడిగా %ా%. పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా క. గోవిందు, పింజరి పెద్ద రాజప్ప, మాదిగ శాంతిమూర్తి, బోయ మహేష్ లు బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా హరిజన దావీదు, బోయ వీరేష్, బోయ చిన్న నరసింహులు, దుదేకుల రంజాన్ లు నియమించబడ్డారు.

**బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ**

"పార్టీ నాయకత్వం ఇచ్చిన ఈ బాధ్యతలు ఎంతో గౌరవమైనవి. మీరు ప్రతి ఒక్కరూ ఈ బాధ్యతను పక్షపాతం లేకుండా నిర్వర్తిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రామ ప్రజల సమస్యలు, అభిప్రాయాలు పార్టీ దృష్టికి తీసుకురావడంలో మీరు కీలక పాత్ర పోషించాలి. జగన్ పాలన విశ్వాసాన్ని ఇంటింటికీ చేర్చడమే మన లక్ష్యం. ఈ కమిటీల ఏర్పాటుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో మరింత పటిష్టమైన మద్దతు లభించనుంది" అని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి గౌడ్, రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 22** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక తన 53వ జన్మదినాన్ని నిన్న హైదరాబాద్‌లోని తన స్వగృహంలో స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ %ద% నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు డి. నజీర్ అహ్మద్, నందవరం మండల పార్టీ అధ్యక్షుడు జే. శివారెడ్డి గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, అభివృద్ధి మార్గంలో ప్రజలను నడిపిస్తున్న శ్రీమతి బుట్టా రేణుక దీర్ఘాయుష్మతో, ఆరోగ్యంగా ఉండాలని, బుట్టా రేణుక నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు.



## యోగా గురువు వెంకటాద్రిని సన్మానించిన మహిళా యోగ సభ్యులు

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 22 పల్లె వెలుగు** యోగా సాధనతో సంపూర? ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ తమ దిన చర్యలో యోగానుభాగం చేసుకోవాలని యోగ గురువు ఉపాధ్యాయులు వెంకటాద్రి తెలిపారు.పట్టణంలో ఆదివారం నాడు రోటరీ క్లబ్ సమావేశ రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో జరిగింది ప్రపంచయోగా దినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ అధ్యక్షులు రామక ృష?రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యోగా గురువు వెంకటాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగ మహిళా సభ్యులు ఏ లత, ప్రజ్ఞ కాలేజీ కరస్పాండెంట్ పద్మజ, లలితమ్మ,దివ్యలక్ష్మీ, రాజేశ్వరి, పార్వతి, ఆయనను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు ప్రపంచవ్యాప్తంగా యోగాకు మంచి ఆదరణ ఉందని. యోగా కీర్తిని ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత ప్రధానమంత్రి మోదీకే దక్కుతుందని ఆయన అన్నారు నాడు తన గురువు మల్లికార్జున శాస్త్రి దగ్గర యోగాను నేర్చు కున్నట్లు యోగా వల్ల పరిపూర? ఆరోగ్యం లభిస్తుందని మనసు ప్రశాంతత అవుతుందన్నారు ప్రతి ఒక్కరూ యోగా నేర్చుకుంటే మంచిదన్నారు. యోగ మహిళ సభ్యులు ఏ లతా పద్మజ యోగ గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామిక వేత్త టీఎంకే వేణుగోపాల్, ప్రజ్ఞ నరసింహారెడ్డి, శబరీష్ సత్యం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి,న్యాయవాది సుబ్బారెడ్డి వైసినరివి ప్రకాష్ మాటీవీ ప్రసాద్ పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో నాట్-పబ్లిక్ హెల్త్ కార్మికుల సమ్మె నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా, ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. ఆదివారం ఆయన అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా విభాగంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులు, వేతనాల పెంపు విషయమై సమ్మెలోకి వెళ్లారని, అయినప్పటికీ నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రోజువారీ కాలక్రుత్యాల్లో నీరు నిత్యావసరమని దృష్టి ఉంచుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా కొంతమంది తాత్కాలిక కార్మికులతో నీటి సరఫరా మెరుగ్గా సరఫరా చేస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే స్థానిక ట్యాప్ ఇన్స్పెక్టర్, సంబంధిత సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శి సంప్రదించాలని కోరారు. మొదట్లో కొంత ఇబ్బంది కలిగినప్పటికీ ఇప్పుడు వాటిని దాదాపు అధిగమించామని పేర్కొన్నారు.



## రేపు నగరపాలకలో ఫిర్యాదుల స్వీకరణ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 10:30 గంటల నుండి ప్రజా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం కమిషనర్ సూచించారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర వ్యాప్తంగా 23న చేపట్టిన యువత పోరు" నిరసన కార్యక్రమం విజయవంతం చెయ్యండి

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ యువతకు పిలుపు

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు జూన్ 22 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం, అధికార టీడీపీ కూటమి ప్రభుత్వంపై నిరసన తెలిపేందుకు "యువత పోరు" పేరిట రాష్ట్రవ్యాప్తంగా జూన్ 23న నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ కార్యక్రమం, టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నిర్లక్ష్యంగా మర్చిపోయిన ప్రభుత్వాన్ని అడ్డుకునే లక్ష్యంతో నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ "ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అధికార కూటమి ప్రభుత్వ అధికారి విస్మరించడం, వారికి న్యాయం చేయకుండా అనేక సమస్యలను ఏర్పరచడం పట్ల యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఈ నిర్లక్ష్య ప్రభుత్వాన్ని నిలిపివేసే వరకు 'యువత పోరు' కార్యక్రమం కొనసాగుతుంది. మన గొంతు వినిపించాల్సిన సమయం ఇప్పుడు వస్తోంది!" అని అన్నారు.

పాలనా బాధ్యతలు చేపట్టిన తరువాత కూడా."టీడీపీ ప్రభుత్వం యువత కోసం చేసిన హామీలను విస్మరించడం, వారి భవిష్యత్తుకు అడ్డంకులు స ృష్టించడం దారుణం. ఈ చర్యలకు నిరసన తెలిపే బాధ్యత ప్రతి ఒక్క యువతపై ఉంది. "యువత పోరు" కార్యక్రమం కేవలం నిరసన కాదు, అది ప్రజాస్వామ్య విధానాలను నిలబెట్టుకునే ఒక ఉత్కంఠయుక్త ఉద్యమంగా మారిపోతుంది." అని బుట్టా ప్రతుల్ యువతను ఉద్దేశించి పిలుపు ఇచ్చారు.



# కలెక్టర్ కు మెమెంటుతోపాటు మంత్రుల అభినందనలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 22: 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడంలో ప్రధాన పాత్ర వహించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి కన్యాకు మేమేంటోతో పాటు మంత్రుల అభినందనలు లభించాయి. ఆయుష్ లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు ఈ మేరకు మెమెంటోను జిల్లా కలెక్టర్కు అందజేశారు. వైద్య శాఖ మంత్రి సత్యప్రసాద్ తో పాటు సినిమా టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ కలెక్టర్ కు అభినందనలు సైతం తెలియజేశారని లైజనింగ్ ఆఫీసర్ పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా ఈనెల 16 17, 18 తేదీలలో విజయవాడలోని డాన్ బాస్కో స్కూల్ నందు మూడు రోజులపాటు రాష్ట్ర స్థాయిలో యోగాంధ్ర కాంపిటీషన్లో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎందుకు గ్రామస్థాయిలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు విజయవాడలో నిర్వహించిన 15 రకాల కాంపిటీషన్లో పాల్గొన్నారు. 10 -18, 18- 35, 35, పైబడిన రకాల వయసు వారందరికీ కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారందరూ రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీలలో 200 మంది పాల్గొన్నారు. ఈ పోటీలలో ఆయుర్వేద వైద్యాధికారి నాగరాజు లై జనింగ్ ఆఫీసర్ గా వ్యవహరించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు వైజాగ్ లో ప్రధానమంత్రి మోడీ చేత బహుమతులను అందజేశారని ఆయన తెలిపారు. యోగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు మెమొంటోతో పాటు మంత్రులు తబ అభినందనలను తెలియజేశారని నాగరాజు వివరించారు

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను సాధిస్తాం







## -ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు బోస్ ఆశయాలకై పోరాటం సాగిస్తాం

పాణ్యం . జూన్ 22 . పల్లె వెలుగు ):నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1939 జూన్ 22న స్థాపించిన అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏ.ఐ.ఎఫ్.బి) 86వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా పాణ్యంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదుట పార్టీ జెండా పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఏ.ఐ.వై.ఎల్ ఏపీ రాష్ట్ర కన్వీనర్ రవీంద్రనాథ్ అధ్యక్షత వహించగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు , జిల్లా కార్యదర్శి వనం వెంకటాద్రి , ఏ.ఐ.వై.ఎల్ పాణ్యం డివిజన్ అధ్యక్ష , కార్యదర్శులు చిరంజీవి , వనం సుధాకర్ , ఏఐవైఎల్ పాణ్యం మండల అధ్యక్షులు హనుమంతు హాజరయ్యారు. అనంతరం రాజునాయుడు మాట్లాడుతూ 1939 సంవత్సరం జూన్ 22వ తేదీన నేతాజీ సుభాష్ చంద్రబోస్ కులమతాలకు అతీతమైన, అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం, బావ భౌతిక వాదాలకు అతీతమైన, ప్రక ృతి వాద విధానంతో మనిషి జీవనం సాగాలని, దేశభక్తితో కూడిన దేశాన్ని మార్చాలి! దేశాన్ని రక్షించాలి! ప్రక ృతి వనరులను ప్రజలకు పంపిణీ చేయాలని, విద్య వైద్యం ప్రభుత్వ రంగంలోనే జరగాలని,, వ్యవసాయరంగం పారిశ్రామికీకరణ సమతూకము ఉన్నప్పుడే సమాజం అభివ ృద్ధిని సాధిస్తుందని, భారతదేశంలో సోషలిస్ట్ స్థాపన తప్పనిసరిగా జరగవలసి ఉంటుందని ఉద్దేశంతో లక్నో నగరంలో అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పతాకావిష్కరణ అనంతరం కేకు కట్ చేయడం జరిగింది. కార్యక్రమంలలో పాణ్యం నేతలు సురేంద్ర , ప్రవీణ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

పల్లె వెలుగు శ్రీశైలం శ్రీశైలం దేవస్థానం లో ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా శ్రీశైలం దేవస్థానం క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఇద్దరు శాశ్వత ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేసిన ఆలయ ఈవో శ్రీనివాసరావు గత నెల 27న హుండీ లెక్కింపులో భక్తులు సమర్పించిన రెండు చిల్లర సంచుల బ్యాంకు కు జమ చేయకుండా తమ వద్ద ఉంచుకున్నారు.ఉద్దేశ పూర్వకంగా తమ క్యాష్ రూమ్ లో పెట్టుకున్నాడని ఫిర్యాదు రావడంతో విచారణా జరిపించి విచారణ నివేదిక అనుసరించి జూనియర్ అసిస్టెంట్లు గా విధులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను మంజునాథ్,శ్రీనివాసులు ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన శ్రీశైల దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు.

# పగడ్బందీగా టీడీపీ సంస్థాగత కమిటీల ఏర్పాటు







ప్రొద్దుటూరు. జూన్ 22 .పల్లె వెలుగు ):ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం సంస్థగత ఎన్నికల సమావేశం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పార్టీ పరిశీలకులు,నాయకులతో ప్రత్యేకంగా సమావేశం సమావేశానికి హాజరైన నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ పార్టీ లక్ష్యాలు, బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి, పార్టీ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి కామెంట్స్ తెలుగుదేశం అధిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అన్ని విభాగాలు, అనుబంధ సంఘాలకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నాం టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి,మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ నిర?యాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కమిటీల ఏర్పాటు పార్టీ కోసం చిత్తశుద్ధితో కష్టపడి పని చేసిన వారికి కమిటీల్లో ప్రాధాన్యత నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు టౌన్ తో పాటు ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాలకు మండల స్థాయి కమిటీలను ఎంపిక చేస్తాం ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి కుటుంబ సాధికారక సారథులను నియమించాం నియోజకవర్గంలోని బూత్ లకు బూత్ కన్వీనర్లను, కో కన్వీనర్లను 100% నియమించాం టిడిపి అధిష్టానం రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో ఇంకా మిగిలి ఉన్న పలు అనుబంధ సంఘాలకు గ్రామస్థాయి నుంచి టిడిపి సంస్థాగత కమిటీల ఎంపికను మండల స్థాయి కమిటీలు పక్రియను నిర్దేశించిన గడువులో గా పూర్తి చేస్తాం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్ కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేయడం హాస్యాస్పదం ప్రొద్దుటూరు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు ఏవిఆర్ ప్రసాద్ కామెంట్స్ నియోజకవర్గ స్థాయి కమిటీలతో పాటు మంచి నాయకత్వ పటిమ గల వారిని ఎంపిక చేసి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి కమిటీల్లో చోటు కల్పించేందుకు అధిష్టానం ద ృష్టికి తీసుకెళ్తాం కమిటీల్లో స్థానం పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ కోసం అంకితభావం, నిజాయితీతో పనిచేయాలి పార్టీ సాధించిన విజయాలను, రాష్ట్రంలో చేపడుతున్న అభివ ృద్ధి సంక్షేమ పథకాలను, పార్టీ నిర?యాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుంది సూపర్ సిక్స్ పథకాల అమలే లక్ష్యంగా ప్రతి ఇంటి వద్దకే సంక్షేమాన్ని తీసుకెళు _న్నాం...

పింఛన్లను ఇచ్చిన మాట ప్రకారం పెంచి అందిస్తున్నాం... అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం... మూడు దీపం గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇస్తున్నాం... రికార్డు స్థాయిలో తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి తల్లుల ఖాతాలకు నగదు జమ చేసాం... త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తున్నాం కూటమి ప్రభుత్వం ను టార్గెట్ చేసి విమర్శిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు దీటుగా తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు సమాధానం ఇవ్వాలి ఈ కార్యక్రమంలో సంస్థాగత ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఏ ప్రతాప్ రాజు, రాజంపేట పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి రామసూరా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఆసం రఘురామిరెడ్డి, ముక్తియార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఈవీ సుధాకర్ రెడ్డి, పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

## యోగ గురువువెంకటాద్రిని ఘనంగా సన్మానించిన రోటరీ క్లబ్



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 22 పల్లె వెలుగు యోగా సాధనతో సంపూర? ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ తమ దిన చర్యలో యోగానుభాగం చేసుకోవాలని యోగ గురువు ఉపాధ్యాయులు వెంకటాద్రి తెలిపారు.పట్టణంలో ఆదివారం నాడు రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో ప్రపంచయోగా దినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ అధ్యక్షులు రామక ృషా?రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యోగా గురువు వెంకటాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆయనను ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ రోటి క్లబ్బు సభ్యుడిగా ఉన్న నన్ను రోటరీ క్లబ్ సభ్యులు యోగా గురువుగా ఆదరించి ఘనంగా సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు అందరికీ క ృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు మంచి ఆదరణ ఉందని. యోగా కీర్తిని ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత ప్రధానమంత్రి మోడీకే దక్కుతుందని ఆయన అన్నారు.నాడు తన గురువు మల్లికార్జున శాస్త్రి దగ్గర యోగాను నేర్చుకున్నారని ఇప్పటికి 24 సంవత్సరాలు దాటి 25 వ సంవత్సరంలోకి నేడు అడుగుపెట్టానన్నారు. యోగా వల్ల పరిపూర? ఆరోగ్యం లభిస్తుందని మనసు ప్రశాంతత అవుతుందన్నారు ప్రతి ఒక్కరు యోగా నేర్చుకుంటే మంచిదన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు రామక ృషా?రెడ్డి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు విశ్రాంతి కాలేజీ ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి ప్రముఖ పారిశ్రామకవేత్త టీఎంసీ వేణుగోపాల్, బ్యాంకు బాలిరెడ్డి,శబరి సత్యం, పేరూరు విజయ్ కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి, పోలేపల్లి సత్యనారాయణ న్యాయవాది సుబ్బారెడ్డి బైసాని రవి ప్రకాష్ మాటీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

# చనిపోయిన యువకుడి కుటుంబ సభ్యులను మరమర్శించిన ఎమ్మేల్యే





పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ): అమనగల్లు మున్సిపాలిటీ మూర్తుజ పల్లి గ్రామానికి చెందిన కాలే మహేందర్ ( టిల్లు) కాటన్ మిల్లు ఎదుట రోడ్డు ప్రమాదంలో మరణించారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో పర్యటన ముగించుకుని హైదరాబాద్ కి వెళ్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాటన్ మిల్లు వద్ద జరిగిన సంఘటన చూసి మ ృతదేహం వద్ద వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తక్షణ సహాయం రూ.5000/- అందజేశారు. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిట్ట నారాయణ కూడా రూ.5000/- వారి కుటుంబ సభ్యులు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ రాథోడ్, శ్రీను, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాప్ లో మహిళలపైకి దూసుకెళ్లిన బస్సు..

బస్టాప్ లో వేచి ఉన్న మహిళలపైకి ఓ బస్సు దూసుకెళ్లింది. దీంతో ముగ్గురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం మధ్యాహ్నం కేరళలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. త్రిసూర్ లోని చోవూర్ బస్టాండ్ లో ముగ్గురు మహిళలు బస్సు కోసం వేచి ఉన్నారు. వర్షం పడుతుండడంతో గొడుగులతో నిల్చున్నారు. ఇంతలో ఓ బస్సు అటుగా వస్తూ అదుపుతప్పింది. ల్లబస్టాప్ ముందు నిల్చున్న మహిళలపైకి దూసుకెళ్లింది. బస్సు మీదికి వస్తుండడంతో తప్పించుకునేందుకు ఆ మహిళలు విఫలయత్నం చేశారు. ఈ ఘటన మొత్తం అక్కడున్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. తాజాగా ఈ వీడియో బయటకు రావడంతో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ అక్కడ నుంచి పరారయ్యాడు.



# నంద్యాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్

**-మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 18 మందికి ఒక్కొక్కరికి 5000/- జరిమాన**

**-మైనర్లు డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**-రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి**

**-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**



**నంద్యాల ప్రతినిధి. జూన్ 22 . (పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ సెంటర్, సంజీవనగర్ గేట్ ,కోవెలకుంట్ల జంక్షన్, వై జంక్షన్, మున్సిపల్ ఆఫీస్, పద్మావతి నగర్ ,సిటీ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్ గాంధీ చౌక్, బైర్మల్ వీధి మొదలగు ప్రాంతాలలో ముఖ్యమైన కూడలలో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ స్పెషల్ డ్రైవ్ లో 18 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడగా వారి వాహనాలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ఉంచి ఒక్కొక్కరికి 5,000/- జరిమాన విధించడంతో పాటు మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నంద్యాల పట్టణ కేంద్రంలో స్కూళ్ళు,కళాశాలలో ముఖ్యమైన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో (మోటార్ వాహన చట్టం నిబంధనలు) గురించి దృశ్యమాధ్యమాల ద్వారా మరియు సమావేశాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కానీ మీలాంటి కొందరు వాటిని పాటించకపోవడం వల్ల మీరు ప్రమాదంలో పడటమే కాకుండా ఇతరులను కూడా ప్రమాదంలో నెట్టివేసే అవకాశం ఉందని కావున మైన డ్రైవింగ్ చేయరాదని పోలీస్ వారి యొక్క మాటలను గడిచిన పెడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కౌన్సిలింగ్ నిర్వహించారు. అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గుర్కె బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడంతోపాటు, ప్రాణాలు కోల్పోతున్నారు. కావునప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తల్లిదండ్రులకు మరియు మైనర్లకు తెలియజేయడం జరిగింది.తల్లితండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించడంతోపాటు మైనర్ డ్రైవింగ్ ను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించరాదని ఏదైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే కుటుంబాలలో తీరని నష్టం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

## ఫీజుల దోపిడీ చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖధికారులు

## ఉమ్మడి జిల్లా కలెక్టర్లు జోక్యం చేసుకోవాలి

**పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న**




**కడప పల్లె వెలుగు జూన్ 22** ఉమ్మడి వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంలు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల మధ్యపెట్టి డొనేషన్ల రూపంలో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని సీబిఎస్ఈ,వసతి గృహాల,ప్లే స్కూల్స్ అనుమతి లేకపోయిన నిర్లక్ష్యం వహిస్తున్నారని, కావున కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు విద్యాశాఖధికారులైన ఆర్జెడి,డీఈవోలు,డిప్యూటీ డిఇఓలు వత్తాసు పలుకుతున్నారని తనిఖీలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే వైఎస్ఆర్ కడప,అన్నమయ్య జిల్లాలోని ఉమ్మడి జిల్లా కలెక్టర్లు పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న డిమాండ్ చేశారు. కడప నగరంలోని పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలో కడప నగరం, ప్రొద్దుటూరు, బద్వేల్, పులివెందల, రైల్వేకోడూరు, మదనపల్లి, పీలేరు ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాల విద్యాశాఖ నిబంధనలు విరుద్ధంగా విద్యార్థులకు అర్హత పరీక్షలు నిర్వహించి, సిబిఎస్ఈ అనుమతి లేకపోయినా, ఉన్నట్లు చెబుతూ ప్లే పాఠశాలలు గుర్తింపు లేకుండా కొనసాగుతున్నాయని అదేవిధంగా వసతి గృహాలు అనుమతి లేకపోయినప్పటికీ సొంతంగా వసతి గృహాలు నిర్వహిస్తున్నారన్నారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు పేరుతో అధిక ధరలు విక్రయాలు జరుపుతున్న జీఎస్టీ, విజిలెన్స్,ఏసీబీ అధికారులు మామూలు మత్తులో మునిగిపోయారని ఆరోపించారు.ఇలా తమ దగ్గరే విక్రయించాలని పాఠశాలలనే తీసుకోవాలని హుకుం జారీ చేశారన్నారు.పలుమార్లు జిల్లాలో ఉన్న ప్రజా విద్యార్థి యువజన సంఘాలు విద్యాశాఖ అధికారులకు స్వయంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి విచారణ గాని తనిఖీలు గాని నిర్వహించలేదని మండిపడ్డారు. కనీసం విద్యాశాఖ అధికారుల కూత వేట దూరంలో ఉన్న పాఠశాలలు తనిఖీ చేసే దానికి కూడా సమయం లేదని అదే విద్యాశాఖ అధికారులు కనీస సౌకర్యాలు లేకుండా కొత్త పాఠశాలలు అనుమతుల విషయంలో, రెన్యువల్ పాఠశాలలు విషయంలో లక్షలాది రూపాయలు యాజమాన్యాల దగ్గర తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. కావున జిల్లా కలెక్టర్లు స్పందించి ఫీజుల దోపిడీ అడ్డుకట్ట వేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ అన్నమయ్య జిల్లా పిడిఎస్ యు నాయకులు మహేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు .

## నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ







**-అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**-రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో విస్తృతంగా దాడులు**

**-సరైన దృవపత్రాలు లేని 25 వాహనాలు 60 లీటర్ల నాటు సారాయి స్వాదినం**

**నంద్యాల ప్రతినిధి. జూన్ 22 . (పల్లె వెలుగు )**:నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి జిల్లాలోని ఆత్మకూరు,ఆళ్లగడ్డ,నంద్యాల సబ్ డివిజన్ లలోని నందికొట్కూర్,కొత్తపల్లి పరిదిలోని నందికుంట ,ఆళ్లగడ్డ రూరల్ పరిదిలోని అహోబిలం, మహానంది బొల్లవరం మొదలగు చోట్ల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది.ఈ ఆపరేషన్ను ఆళ్లగడ్డ రూరల్ సీఐ డి. మురళీధరరెడ్డి , శిరివెళ్ల సీఐ, ఏం. దస్తగిరి బాబు మరియు చాగలమర్రి, దోర్నిపాడు, శిరివెళ్ల పోలీస్ స్టేషన్లకు చెందిన సబ్ఇన్స్పెక్టర్లు, నందికొట్కూరు టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్ జయ శేఖర్ మరియు ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి,మహానంది సబ్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి,నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి సమన్వయంతో విజయవంతంగా చేపట్టారు.ఈ సంధరరేగా నంద్యాల జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు అదికారులు ఆధ్వర్యంలో పైన తెల్పిన ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో వారివారి పోలీసు స్టేషన్ టీం సిబ్బంది స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి నేడు తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందరరేగా అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన దృవపత్రాలు లేని 25 వాహనాలు 60 లీటర్ల నాటు సారాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది.ఈ ఆపరేషన్ ప్రజల భద్రతను బలోపేతం చేయడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం, మరియు శాంతి భద్రతల పరిస్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా నిర్వహించబడింది.గ్రామాలలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా ప్రజలందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి జీవించాలని, ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీస్ వారిని సంప్రదించాలని ,ఎట్టి పరిస్థితులలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనరాదని తెలియజేయడం జరిగింది.





## తెలుగుదేశంపార్టీ సంస్థాగత పదవుల కమిటీ నియామకాలపై నియోజకవర్గస్థాయి నాయకులు,కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 22** ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు పార్టీ సంస్థాగత పదవుల కమిటీలను త్వరలో పూర్తి చేయవలసినదిగా టిడిపి రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి సమావేశన్ని నిర్వహించి పార్టీకోసం పనిచేసిన ప్రతిఒక్కరికి పదవులు దక్కుతాయని మీమీ గ్రామ,వార్డుల నందు స్థానికంగా పార్టీకోసం పనిచేసిన వారిని గుర్తించి పేర్లను పంపాలని త్వరలోనే పట్టణ మండల నియోజకవర్గ కమిటీలను పూర్తి చేస్తామని ప్రసంగించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పార్టీ పదవుల నియామాక ప్రక్రియకు టిడిపి రాష్ట్ర కార్యాలయం నుండి పరిశీలకులుగా నియమించిన ప్రొద్దుటూరు పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్ , అద్దేపల్లి పుష్పరాజు , కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు గారు విచ్చేయడం జరిగినది కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య , టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,మాజి మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి , వియస్ ముక్తియార్ , టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధీకార్ రెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు నోయోజవర్గంలోని గ్రామ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫీజుల్ ఫుల్.. సౌకర్యాలు నిల్..!!

**ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు పాతర**

**పుట్టగొడుగుల వెలుస్తున్న పాఠశాలలు**

**సౌకర్యాలపై నిర్లక్ష్యం**

**ఫిట్నెస్ లేని బస్సులు**

**ప్రేక్షక పాత్రలో అధికారులు**



**కడప పల్లె వెలుగు జూన్ 22** కడప జిల్లాలో ప్రైవేట్ విద్యా వ్యవస్థ ఆగమ్య గోచరంగా కొనసాగు తుంది. విద్యావ్యాపారమే లక్ష్యంగా ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నట్లు తెలుస్తుంది. విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకుండానే పలు పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారు. కార్పొరేట్, ఇంటర్నేషనల్ లాంటి పేర్లతో కొత్త పాఠశాలలు ఏర్పడుతున్నప్పటికీ నిబంధనల మేర కు ఉండాల్సిన వసతులు కానరావడం లేదు. మరోవైపు నర్సరీ నుండి పదవ తరగతి వరకు అధిక మొత్తంలో ఫీజులు గుంజుతున్నప్పటికీ విద్యార్థులకు మాత్రంమె రుగైన సౌకర్యాలు ఉండడం లేదు. కొన్ని పాఠశాలల్లో ఇరుకైన గదులు ఉండడం, క్రీడమైదానాలు కూడా లేక తీవ్ర ఇబ్బందుల మధ్య విద్యార్థుల చదువు సాగుతు న్నట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ అనుమ తులు లేకుండానే కొన్ని పాఠశాలలు కొనసాగుతు న్నాయని తెలుస్తుంది. ఆయా పాఠశాలలకు సంబం ధించి విద్యార్థులను తీసుకువచ్చే బస్సులు కూడా నిబంధనల మేరకు లేవని సమాచారం. రోడ్డు రవాణా శాఖ అధికారుల అనుమతుల విషయంలో కూడా విద్యాసం స్థల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఫిట్నెస్ లేకుండానే ప్రమాదకరంగా విద్యార్థులను తీసు కొస్తున్నారు అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు చేపడితే ప్రైవేట్ పాఠశాలల బాగోతం బయటపడుతుంది. కొన్ని పాఠశాలల్లో బస్సులలో కాకుండా ఆటోలు, మినీ వ్యాన్ల ను ఏర్పాటు చేసి చిన్నపిల్లలను ప్రమాదకరంగా తీసుకో స్తున్నారు. ప్రైవేటు విద్యా వ్యవస్థ విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ప్రేక్షక పాత్రలో ఉండడం పట్ల తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏలాంటి వసతులు లేని పాఠశాలల ఏర్పాటుకు అనుమతులు ఎలా ఇస్తా రని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ యాజమాన్యాల నుండి అందిన కాడికి దండుకొని దొడ్డి దారిన అనుమ తులు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు రాజ కీయ ఒత్తిలతో కూడా అధికారులు అనుమతులు ఇవ్వా ల్సి వస్తున్నట్లు తెలుస్తుంది. పాఠశాలలోనే పుస్తకాలు, దుస్తులు విక్రయిస్తూ కొన్ని పాఠశాలలు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. క్వాలిటీ లేని దుస్తులకు వేలాది రూ.

పాయలను వసూలు చేస్తున్నట్లు సమాచారం. తప్ప నిసరి పరిస్థితుల్లో వేలాది డబ్బులను తమ పిల్లల కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆ విధంగా వ్యక్తం చేస్తున్నారు. మెరుగైన విద్య కోసం తల్లిదండ్రులు భారం భరిస్తే తప్పు ఏమిటని కొన్ని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఎదురు ప్రశ్నిస్తున్నారు. ఫీజుల భారం అనుకుంటే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పలు సందరాల్లో తల్లిదండ్రులకు సమాధానం ఇస్తున్నారని తెలిసింది. సగటు తల్లిదండ్రులు విధి లేని పరిస్థితుల్లో ప్రైవేటు యాజమాన్యాలను ఆశ్రయిస్తున్నారు. ఏదేమై నా తల్లిదండ్రులు పెట్టే అధిక ఫీజుల నేపథ్యంలో విద్యా ర్థులకు మెరుగైన వసతులు కల్పించడం ఎంతైనా అవస రం. అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రైవేట్ పాఠశాలలను తని ఖీలు చేపట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని విద్యా ర్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మహానంది దేవస్థానంలో అంతర్గత బదిలీలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది దేవస్థానంలో అంతర్గత బదిలీలు జరిగాయి. ఇందులో పర్యవేక్షకులు నీలకంఠంరాజు ఉదయం ఆలయ పర్యవేక్షణ, మధ్యాహ్నం నుంచి ఏ2, ఏ3, ఏ5, ఏ6తోపాటు సీ1, సీ2, సీ3 సీట్లు చూడాల్సి ఉంటుంది.ఆలయ పర్యవేక్షకులు శశిధరరెడ్డి అన్నదానం, కంప్యూటర్ సెక్షన్తో పాటు ఏ1, ఏ4, బీ2 సెక్షన్లు చూడాల్సి ఉంటుంది. ఇన్చార్జ్ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి మధ్యాహ్నం ఆలయ పర్యవేక్షణ, శానిటేషన్, అకామడేషన్, ఇంజినీరింగ్ సెక్షన్లు చూస్తారు. గుమస్తా జగదీశ్వరరెడ్డికి ఏ2 సీటు, ఎస్టాబ్లిష్ మెంట్, జనరల్ ఆడిట్ కేటాయించారు. గుమస్తా అనురాధకు గోశాల, వాటర్ వర్క్స్ కేటాయించారు.వెంకటనారాయణకు పడితరం, శానిటేషన్ విభాగాల్లో నియమించారు. లోకేశ్వరప్పకు క్యాషియర్,అకౌంట్స్, బీ. నాగభూషణానికి రెవెన్యూ, టీ .నాగమల్లయ్యకు ఉదయం ఆలయ ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ తోపాటు ఏ6 సీటును కేటాయించారు. మరో ఇద్దరు ఏజన్సీ ఉద్యోగులను వీరికి సహాయకులుగా విధులు కేటాయించడం జరిగింది. ఈమేరకు ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి అంతర్గత బదిలీ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అలాగే ఆలయంలో మూడు నెలలకోసారి విధులు మార్చాల్సిన అర్చకుల విధులపై, ఉన్నతాధికారులు ఎందుకు దృష్టి పెట్టడంలేదని ఆలయ ఉద్యోగ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# సంక్షేమ వసతి గృహాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి





**సంక్షేమ వసతి గృహాల సంక్షేమాన్ని గాలికి**

**ఇంచార్జ్ వార్డెన్ల ఆస్తులపై సిట్ విచారణ జరపాలి**

కడప పల్లె వెలుగు జూన్ 22 జిల్లాలో ఉన్న సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని, ఎస్సీ ఎస్టీ బీసీ వార్డెన్స్ అక్రమాస్తులపై సిట్ విచారణ చేపట్టాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు స్థానిక కడప నగరంలోని నెంబర్ 3 హాస్టల్ ను ఆర్ఎస్ఎఫ్ బృందం పరిశీలించారు అనంతరం విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులను సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయన్నారు కాస్మోటిక్, మెస్ చార్జీలు విడుదల చేయాలన్నారు ఖాళీగా ఉన్న కమాటి, వాచ్మెన్, వంట మాస్టర్, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఒకే వార్డెన్ కు రెండు మూడు హాస్టల్స్ ఇన్చార్జులుగా ఇచ్చి అవినీతి అక్రమాలకు పాల్పడడానికి జిల్లా అధికారులే లైసెన్సులు ఇస్తున్నారని మండిపడ్డారు ఇన్చార్జిల పాలనలో ఒక్క హాస్టల్ నుండే ఇతర హాస్టల్స్ కు భోజనం సప్లై చేయడం ఏమిటంటే వారు ప్రశ్నించారు ఫిల్టర్ వాటర్ ఇవ్వకపోవడం కారణంగా విద్యార్థులు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు బాత్రూంలో శుభ్రం చేయకపోగా కనీసం డోర్లు కూడా ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు తక్షణమే జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ వార్డెన్స్ ఆస్తులపై సిట్ విచారణ చేపట్టాలని, ఇన్చార్జి వార్డెన్ కు కొమ్ము కాస్తున్న జిల్లా సంక్షేమ వసతి గృహాల అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శిలాఫలకం కూల్చివేత

**పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు**

**దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



భూపాలపల్లి జూన్ 22 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండల కేంద్రంలోని దక్షిణముగా ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఘనపసముద్రం సరస్సు కట్టపై ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈనెల 5న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా సరస్సు సుందరీకరణ కోసం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో సాస్కి పథకంలో భాగంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. కేవలం 15 రోజుల్లోనే శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయమై సంబంధిత పర్యాటకశాఖ అధికారులు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై రేఖ అశోక్ కుమార్ ధ్వంసం చేసిన శిలాఫలకాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు. శిలాఫల్కం ధ్వంసం విషయం మండల కేంద్రంలో చర్చనియంషంగా మారింది. శిలాఫలకం ధ్వంసం విషయమై భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు జిల్లా ఎస్పీతో మాట్లాడినట్లు సమాచారం.

# పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి



జూన్ 22 పల్లె వెలుగు నాగారం: పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు మరువలేనివని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు నేతాజీ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు చీరలు, బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి హాజరై దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు సైనికుల్లా పనిచేయడంతోనే స్వఛ్ నాగారం సాధ్యమైందన్నారు. పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జు శ్రీనివాస్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కేశవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రతినిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు..





**ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి గృహాల భూమి పూజ లో పాల్గొన్న సతీష్ గౌడ్.**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి లబ్ధిదారుల కృతజ్ఞతలు**

భూపాలపల్లి జూన్ 22 పల్లె వెలుగు ప్రతినిధి: ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి నిరుపేద కు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి గుడిసెలు లేని గృహాలను చూడడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కృషి చేస్తున్నారు అని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.మండలంలోని ఏంపేడు,కుందన పల్లి,కలికోటపల్లిలో గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ గృహాలకు ఆయన ఆయా గ్రామ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ గృహాలు నిర్మించిందని,పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఆశ చూపి ప్రజలను మోసం చేయగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తూ,అన్ని గ్రామాలకు దళారుల బెడద లేకుండా ఎలాంటి లంచాలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు

ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని దీంతో నిరుపేదల సొంతంటి కల నేడు సహకారం కాబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.ఇది మొదటి దశ మాత్రమేనని, మరిన్ని దశలలో అన్ని గ్రామాలలోని పేదలకు ఇండ్లు కచ్చితంగా ఈ ప్రభుత్వం మంజూరు చేసి రాష్ట్రంలో గుడిసె లేని గృహాలను చూడడమే లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ..రూపాయి ఖర్చు లేకుండా మా ఇల్లు లేని బాధలను అర్థం చేసుకొని నిజమైన అర్హులను ఎంపిక చేసి మా సొంత ఇంటి కల సహకారం చేస్తున్నందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు,కాంగ్రెస్ ప్రభుత్వానికి, లబ్ధిదారుల ఎంపికలో నిత్యం అర్హులైన ఎంపిక చేయాలని గ్రామాలలో పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ కి,ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పచ్చిక దిలీప్ రెడ్డి,ఇసంపల్లి పోశాలు,పంజాల రవి నాయకులు నాగుల నరేందర్,పొనగంటి రమేష్,దేశిని మొగిలి గాజర్ల విష?,నల్లబెల్లి మొండయ్య,అరగొండ రాజయ్య,అరపల్లి తిరుపతి,దాసరపు కుమార్,ఆర కొండ క్రాంతి,అబ్బ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసాలో 1 లక్షా 46 వేల 808 మంది రైతుల ఖాతాలలో నగదు జమ.

**జిల్లా వ్యవసాయ అధికారి కల్పన.**



మంచిర్యాల బ్యూరో జూన్ 22, పల్లె వెలుగు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1 లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో 176 కోట్ల 95 లక్షల 36 వేల 781 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 48 వేల 890 మంది రైతులకు సంబంధించిన 189 కోట్ల 70 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో 176 కోట్ల 95 లక్షల 36 వేల 781 రూపాయలు జమ చేయడం జరిగిందని వారు తెలిపారు.

# దమ్మాయిగూడ నాగారం మున్సిపాలిటీలో 52 డిఫెన్స్ మద్యం బాటిల్లో పట్టివేత ...



జూన్ 22. పల్లె వెలుగు దినపత్రిక ఢిల్లీ ప్రాంతాల నుంచి తీసుకువచ్చి దమ్మాయిగూడ నాగారంలో అమ్మకాలు... ఢిల్లీ లో తక్కువ ధరలకు డిఫెన్స్ మద్యం బాటిల్స్ ను కొనుగోలు చేసి హైదరాబాద్ కు తీసుకొని వచ్చి ఎక్కువ ధరలకు అమ్మకాలు సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఒక వ్యక్తిని ఆదివారం సికింద్రాబాద్ డిటిఎఫ్ సిఐ సావిత్రి సౌజన్య సిబ్బంది కలిసి పట్టుకున్నారు. సికింద్రాబాద్ ఆలాో హొటల్ వద్ద దండు వెంకటసుబ్బయ్య అనే వ్యక్తిని ఆలాో హొటల్ వద్ద ఉండడం గమనించి సుబ్బయ్యను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్నటువంటి బ్రీఫ్ కేసులో తనిఖీలు నిర్వహించగా అందులో టీచర్స్ 52 మద్యం బాటిళ్లు లభించాయి. ఈ మద్యం బాటిల్లు ఢిల్లీలోని డిఫెన్స్ కు చెందినవిగా గుర్తించారు. ఢిల్లీలో రూ.850 కొనుగోలు చేసి టీచర్స్ బాటిల్స్ ని దమ్మాయి గూడా, నాగారం ప్రాంతాల్లో రూ. 1800 కు అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్న వెంకటసుబ్బయ్యను అరెస్ట్ చేశారు. సంబంధిత మద్యం బాటిల్లను నిందితుని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. మద్యం బాటిల్ పట్టుకున్నటువంటి టీంలో సీఐతో పాటు సిబ్బంది రాజు, రవి, సత్యనారాయణ ఖలీమ్, శిల్ప, వరలక్ష్మి, ఉన్నట్లు తెలిపారు. మద్యం బాటిల్లు పట్టుకున్నటువంటి టీంను ఏఎస్ శ్రీనివాసరావు ఎక్సైజ్ సూపర్డెంట్ పంచాక్షరీలు అభినందించారు.

# ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం.



మంచిర్యాల బ్యూరో జూన్ 22, పల్లె వెలుగు నిన్నటి రోజు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆఫీసర్స్ క్లబ్ %జజజ%లో, లేడీస్ క్లబ్ శ్రీరాంపూర్ ఏరియా వారి ఆధ్వర్యంలో ఈరోజు యోగా కార్యక్రమాలను లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్, సేవా అధ్యక్షురాలు ఎం ఉమా రాణి శ్రీనివాస్, అధ్యక్షతన నిర్వహించినారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ , సేవా అధ్యక్షురాలు ఎం ఉమా రాణి శ్రీనివాస్, మాట్లాడుతూ..... మొదటగా అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలను లేడీస్ క్లబ్ మెంబర్స్ కి తెలియజేశారు. అలాగే అందరు కూడా ప్రతి రోజూ ఒక గంట సమయాన్ని కేటాయించి యోగా చేసినట్లయితే మీ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ మెంబర్స్, యోగ మాస్టర్లు పాల్గొన్నారు.

# ప్రతిభ కాలేజీ విద్యార్థుల సర్టిఫికెట్లు కార్యాలయంలో ఇవ్వాలి.

**విద్యార్థులకు న్యాయం చేయాలి.**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ డిమాండ్.**



మంచిర్యాల బ్యూరో జూన్ 22, పల్లె వెలుగు ప్రతిభ కాలేజీ కు సంబందించిన విద్యార్థుల సర్టిఫికెట్స్ ను ఆకుల కిరణ్ అనే వ్యక్తి కి మహేందర్ రెడ్డి ఇచ్చి విద్యార్థుల ఇంటికి వెళ్లి అధిక ఫీజులు వసూలు చేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ సంతకం లేకుండా ఎవరిదో సంతకం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. అధికారులు ఎవరు కూడా స్పందించడం లేదు.కావున వెంటనే విద్యార్థుల సర్టిఫికెట్ను ను %ణ×జూ% అధికారి ప్రతిభ కళాశాల సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకుని విద్యార్థులకు ఎలాంటి ఫీజులు లేకుండా ఇచ్చే విధంగా చర్య తీసుకోవాలి.అదే విధం గా ప్రతిభ జూనియర్ కళాశాల ఫస్ట్ ఇయర్ కంప్లీట్ చేసుకొని. సెకండ్ ఇయర్ కు వెళ్లే విద్యార్థులను మంచిర్యాల లోని ఒక కళాశాల కు ఒక్కొక్కరికి 4000/- చొప్పున మహేందర్ రెడ్డి అమ్ముకున్నాడు అని సమాచారం.స్టూడెంట్స్ కు వారికి నచ్చిన కాలేజీ లో అడ్మిషన్ తీసుకొనే విధం గా %ుజ% లు కూడా ఎలాంటి ఫీజులు లేకుండా %ణ×జూ% ఆఫీస్ నుండి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.ఎట్టి పరిస్థితిలలో విద్యార్థులు ఇబ్బంది పడకుండా సంబంధిత అధికారులు %ణ×జూ%,కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో %ూణూఖ% జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్ పాల్గొన్నారు.

# టెల్ అవీవ్, జెరూసలెం నగరాలపై ఇరాన్ క్షిపణుల వర్షం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అమెరికా దళాలు ఇజ్రాయెల్ సైనిక చర్యలో భాగంగా ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలపై దాడి చేసిన కొన్ని గంటల్లోనే, ఇరాన్ ఆదివారం ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్ రెండు విడతలుగా మొత్తం 27 క్షిపణులను ఇజ్రాయెల్‌లోని హైఫా, టెల్ అవీవ్ నగరాలపై ప్రయోగించినట్లు సమాచారం. ఈ దాడుల్లో కనీసం 11 మంది గాయపడ్డారు. “ఇరాన్ మరోసారి క్షిపణులను ప్రయోగించడంతో ఇజ్రాయెల్ వ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయి” అని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) ట్వీట్ చేశాయి. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, ఫోర్డో, నతాన్జ్, ఇస్ఫహాన్‌లలోని మూడు ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దళాలు దాడి చేశాయని తెలిపారు. ఈ దాడుల్లో బీ-2 బాంబర్లను ఉపయోగించినట్లు ఒక అమెరికా అధికారి రాయిటర్స్‌కు వెల్లడించారు. “ఈ దాడులు అద్భుతమైన సైనిక విజయం. ఇరాన్ కీలక అణు ఇంధన శుద్ధి కర్మాగారాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి,”

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.





**మంచిర్యాల బ్యూరో జూన్ 22, పల్లె వెలుగు**

హాజీపూర్ మండల%శీ% ర్యాలీ గ్రామంలో 60మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వంత ఇంటి కల సాకారం కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా గ్రామ ప్రజలు శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావు కి ఘన స్వాగతం పలి కారు. ఈసందరరేగా మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ....

మీకు ఇంకా ఎన్ని సమస్యలు ఉన్న వాటన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. ఇది ఇందిరమ్మ రాజ్యమని, ప్రజా పాలనలో ప్రజలే న్యాయ నిర్నేతలని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతివారికి అన్ని పథకాలు అందేలా చూస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ):** ఆదివారం మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖలీల్ కుమార్తె వివాహ వేడుక కార్యక్రమం బిఎన్ఆర్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు ఆమనగల్లు మండల మాజీ ఎంపీపీ అనిత విజయ్, కె ఎన్ ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి యండి. ఫరీద్, అబెడ్, జహీర్, సలీం, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# నా పేరు మీద ఓ పది నవల లైనా ఉండాలి

బెస్తలు, జాలర్లు, పల్లెకార్లు, మత్స్యకారులు, గంగపుత్రులు, అగ్నికుల క్షత్రియులు... పేర్లు ఏవైనా, పని ఒకటే. ఊహ తెలిసిన తర్వాత నా చుట్టూ నేను చూసిన, అనుభవించిన జీవితం ఇది. కొన్నేళ్ళ క్రితం వరకూ మా నాన్నతో కలిసి చేపలు పట్టాను. మా కుటుంబం ప్రస్తుతం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి దగ్గర్లో బుగ్గవాగు రిజర్వాయర్ ఒడ్డున స్థిరపడి, చేపలు పట్టడమే వ ృత్తిగా గత యాభై ఏళ్లుగా బతుకుతుంది. మాలాంటి మరికొన్ని కుటుంబాలు కలుపుకొని అక్కడొక ఊరు ఏర్పడింది. నా చిన్నప్పుడు చదువుకోవడానికి అక్కడ బడి లేదు. ఐదో తరగతి అక్కడా ఇక్కడా చదువుకుని హై స్కూల్ చదువుకు మా స్వస్థలం, విశాఖ జిల్లా (ప్రస్తుత అనకాపల్లి జిల్లాలో) రాంబిల్లి మండలంలో సముద్ర తీరంలో వాడ నర్సాపురం గ్రామం వచ్చాను. శ్రీకాకుళం నుంచి కాకినాడ దాకా ఉన్న తీర ప్రాంత గ్రామాలన్నీ మా వాడ బలిజలవే. నేను అక్కడే మా అమ్మమ్మ, మావయ్యల దగ్గర వాడరాంబిల్లిలో ఉంటూ హైస్కూల్లో చదువుకున్నాను. సెలవుల్లో మా అమ్మానాన్నల దగ్గరికి (బుగ్గ వాగు) వెళ్లినప్పుడు నాన్నతో చేపలు పట్టేవాడిని. నవలలో రాసిన ఎన్నో విషయాలు, నా స్వీయ అనుభవాలే. అలాగే మా పెద్దవాళ్ళ దగ్గర చిన్నప్పటి నుంచీ విన్న కథలు, ముఖ్యంగా ఓడలు తయారు చేసే మేము చేపలు పట్టే వ ృత్తిలోకి ఎలా వచ్చాము అని చెప్పే కథ మా నానమ్మ దగ్గర విన్నాను. దాన్ని ఆవిడ చెప్తుంటే రికార్డు చేసుకొని మళ్ళీ ఆవిడ మాటల్లోనే చెప్పడానికి ప్రయత్నించాను. విశాఖపట్నం నుంచి రాష్ట్రంలోని చాలా ప్రాంతాలకి జరిగిన మా వలస జీవితపు కథ కూడా మా పెద్దల నుంచి విన్నాను. ఇది చరిత్ర పుస్తకాల్లో ఎక్కడా కనిపించని ఒక ఈ నవలలో భారతదేశ సామాజిక గతం, రాజకీయ వర్తమానం కలిసి సాగుతాయి. మైరావుడి పాత్రను జానపద కథానాయకుడి శైలిలో చిత్రించారు. ఇలా రాయాలని ఎందుకు అనిపించింది? తెలుగులో ఇప్పుడు అనేక నేపథ్యాల నుంచి రచయితలు వాళ్ళ సమూహాల చరిత్రని కథలు, కవితలు, నవలల రూపంలో రికార్డు చేస్తున్నారు. నాకూ అలా మా వాడబలిజ సమాజపు చరిత్రని, జీవనాన్ని, కష్టాన్ని సాహిత్యంలో రికార్డు చెయ్యాలని అనిపించింది. దీన్ని ఒక జానపద కథానాయకుడి కథలా చెప్పాలనుకోవడానికి నాకు అలాంటి సాహిత్యం, సినిమాలు అంటే ఉన్న ఇష్టమే కారణం. జానపద సాహిత్యం మ్యాజిక్ రియలిజం శైలికి దగ్గరగా ఉంటుంది. అందులో ఊహ చెయ్యడానికి చాలా స్కోప్ ఉంటుంది. అలాగే అమితావ్ ఘోష్ లాంటి ఇండియన్ ఇంగ్లీష్ రైటర్ల రచనలు చదివిన ప్రభావం, నేను చూసిన కొన్ని సినిమాలు, వెబ్‌సిరీస్‌ల ప్రభావం కూడా ఈ నవల విషయంలో నా రచనా శైలిని కొంత ఇంపాక్ట్ చేశాయి. చదివినవాడికి ఒక కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి అనేది నా ముఖ్య ఉద్దేశం. మీరు ఇప్పటికి మూడు నవలలు రాశారు. కథా రచన కంటే నవలా రచన మీదే ద ృష్టిపెట్టడానికి కారణం ఏమిటి? నవల నాకు ఇష్టమైన ప్రక్రియ. ఎంతో చెప్పొచ్చు, ఎలాగైనా చెప్పొచ్చు. సరళంగా, క్లిష్టంగా... ఏమైనా చెప్పొచ్చు. ఒక రోజులో జరిగే కథని వెయ్యి పేజీలు రాయచ్చు. వందేళ్ల కథని వందపేజీల్లో చెప్పేయొచ్చు. నేను ఫైన్ ఆర్ట్స్ స్టూడెంట్‌ని కాబట్టి ఆ భాషలో ఇది "చాలా ఫ్లెక్సిబుల్ మీడియం" అంటాను. కథలు కూడా ఒకటి రెండు రాశాను. కానీ నవల చదవడంలోనూ, రాయడంలోనూ మజానే వేరు. ఒక సుదీర్ఘమైన ప్రయాణంలా ఉంటుంది నవల చదవడం, రాయడం కూడా అంతే. ఇంకా చెప్పాలంటే ఒక నవల రాయడం మొదలయ్యాక నా మీద ఒక బాధ్యత ఉన్నట్టు ఫీల్ అవుతా, అది రాయడం పూర్తి చెయ్యాలి, అది చెయ్యడం కోసం అన్నా బతికి ఉండాలి. జీవితేఛ్ఛ అంటారు కదా! అలాంటిది కలిగిస్తుంది అన్నమాట. కథలు కూడా రాద్దాం అని కొంతకాలంగా అనుకుంటున్నాను. కానీ నవలా రచయితగానే పేరు తెచ్చుకువాలనేది నా లక్ష్యం. నా పేరు మీద ఓ పది నవలలు అయినా ఉండాలనేది నా కోరిక.



# బాబోయ్.. పులి



నల్లమల అటవీ సమీప గ్రామాల్లో పెద్దపులి పంజా దెబ్బకు రెండు నెలల వ్యవధిలోనే 10కిపైగా పశువులు మ ృత్యువాత పడ్డాయి. ముఖ్యంగా అర్ధవీడు మండలంలో రాత్రి వేళల్లో పులి సంచరిస్తూ మేతకు వెళ్లిన పశువులను, ఆవులను, ఎద్దులను చంపేస్తున్నది. తాజాగా గురువారం సాయంత్రం దొనకొండ ప్రాంతంలో మేతకు వెళ్లిన ఆవుపై పెద్దపులి దాడి చేసింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆవు తప్పించుకుని వచ్చి గ్రామసమీపంలో పడిపోయింది. శుక్రవారం ఉదయం ఆవును గుర్తించి ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. గడిచిన రెండు నెలల కాలంలో నల్లమల అటవీ సమీప గ్రామాల్లో 6 ఎద్దులు, 4 ఆవులను పెద్దపులి చంపేసింది. అర్ధవీడు మండలంలోని బొల్లుపల్లి, పాపినేనిపల్లి, కొత్తూరు, వీరభద్రాపురం, దొనకొండ, వెలగలపాయ లోయల్లో, యర్రగొండపాలెం, తుమ్మలబయలు తదితర గ్రామాల్లో పెద్దపులి దాడి చేసి 10 పశువులను చంపేసింది. వీటన్నింటిని ఒకటి లేదా రెండు పెద్దపులులు చంపి ఉంటాయని భావిస్తున్నారు. దీనిపై అటవీశాఖ అధికారులను వివరణ కోరగా పెద్దపులులు ఆహారం కోసం రోజుకు 50 కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తాయని, వీటన్నింటిని ఒకే పెద్దపులి దాడి చేసి చంపి ఉంటుందని చెప్పలేమన్నారు. దాడి చేసిన ప్రాంతంలో పాదముద్రలు సేకరించి వాటిని పరిశీలించి ఒకే పులేనా, లేదా రెండు పులులా అని చెప్పగలమన్నారు. ఏడాది కాలంగా ఈ ప్రాంతాలలో సంచరిస్తున్న పులుల విషయంలో గ్రామస్థులు జాగ్రత్తగా ఉండాలని, చీకటి పడగానే ఇళ్లకు చేరుకోవాలని సూచించారు.

## ఏపీలో వెయ్యి పడకల క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తాం




బసవతారకం క్యానర్ ఆస్పత్రి 110 పడకలతో ప్రారంభమై ప్రస్తుతం 700కుపైగా పడకలకు విస్తరించిందని ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలక ృష? తెలిపారు. త్వరలోనే ఏపీలో వెయ్యి పడకల ఆస్పత్రి నిర్మాణం ప్రారంభించనున్నామని చెప్పారు. లాభాపేక్ష లేకుండా, పేద, ధనిక భేదాలు, వివక్ష చూపకుండా క్యాన్సర్ బాధితులందరికీ చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. వేదికపై ఉన్న తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహను ఉద్దేశిస్తూ.. ఆయన పేరుతో ఓ సినిమా తీయాలని ఉందని సరదాగా వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రజతోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందరరేగా దేశంలోనే మొదటిసారిగా బసవతారకం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక లీనియర్ యాక్సిలేటర్ రేడియోథెరపీ యంత్రాన్ని తెలంగాణ గవర్నర్ జిష?దేవ్‌వర్మ.. రోగులకు గుండె సంబంధిత పరీక్షలు, చికిత్స అందించడానికి ఏర్పాటు చేసిన ఆధునిక క్యాథ్‌ల్యాబ్‌ను మంత్రి రాజనర్సింహ ప్రారంభించారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో లిఫ్టును ఒక దివ్యాంగుడు నిర్వహించడం చూసి సంతోషించానని.. ఈ తరహాలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో దివ్యాంగులకు ఉపాధి కల్పించవచ్చేమో ఆలోచించాలని మంత్రి దామోదర రాజనర్సింహకు గవర్నర్ సూచించారు. బాలక ృష? తనను కలవడానికి వచ్చినపుడు ఒక సినీ హీరో వచ్చారని భావించానని.. కానీ ఆయనతో మాట్లాడాక గ్రేట్ హీరో విత్ ఏ మిషన్ అని తెలిసిందన్నారు.

## ౖజగన్ వాహనం కిందపడి వ్యక్తి మ ృతి... ఎంపీ లావు శ్రీక ృష్ణదేవరాయలు ఏమన్నారంటే...!

రాజకీయ నాయకుల ర్యాలీలలో ఎవరి ప్రాణాలకు హాని కలిగే పరిస్థితి రాకూడదని నరసరావుపేట టీడీపీ ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు అభిప్రాయపడ్డారు. ఇటీవల జగన్ కాన్వాయ్ వాహనం కిందపడి సింగయ్య అనే వ్యక్తి మ ృతి చెందిన ఘటనపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రాజకీయాలు ఎన్నటికీ ప్రాణాలను బలిగొనకూడదని పేర్కొన్నారు. ర్యాలీలు, రోడ్‌షోలు ప్రజలలో ఆశను, భరోసాను నింపేవిగా ఉండాలి తప్ప, విషాదాలకు కేంద్రాలుగా మారకూడదని శ్రీక ృష?దేవరాయలు తెలిపారు. ప్రజా జీవితంలో భద్రత, గౌరవం, మానవత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వీటి విషయంలో రాజీ పడకూడదని ఆయన సూచించారు. ఏ నాయకుడి ప్రచార కార్యక్రమమైనా ప్రజల ప్రాణాల కంటే గొప్పది కాదని స్పష్టం చేశారు. ఇలాంటి విషాద ఘటనలు జరిగినప్పుడు ఎటువంటి బాధ్యత తీసుకోకుండా, వాటిని కేవలం సాధారణ సంఘటనలుగా పరిగణించడం అత్యంత దుర్మార్గమని ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు విమర్శించారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే ఇలాంటి రాజకీయాలకు ఇప్పటికైనా స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. ఈ దురద ృష్టకర ఘటనపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు తక్షణమే విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీక ృష?దేవరాయలు డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఘటనలపై స్వతంత్ర విచారణ జరిపించాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కిచెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన కాన్వాయ్ వాహనాలపైనా, కార్యక్రమ నిర్వాహకులపైనా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి దురెటనలు పునరావ ృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజల భద్రతకు పెద్దపీట వేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు జగన్ వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మ ృతి చెందిన వీడియోను కూడా పంచుకున్నారు.

# దుస్థితిలో గ్రామీణ రోడ్లు

గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గ్రామీణ రోడ్లు అధ్వానంగా మారాయి. కొన్ని చోట్ల వాహనాల సంగతి ఎలా ఉన్న ఎడ్ల బండ్లు సైతం వెళ్లలేకుండా ఉండగా మరికొన్ని చోట్ల మరమ్మతులకు నోచుకోక కుంటలు, చెరు వులను తలపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె పంచా యతీ ప్రధాన రహదారి నుంచి దాదాపు నాలు గున్నర కిలోమీటరు అధ్వానంగా ఉంది. ఈ పంచాయతీని ఆనుకుని సుంకేసులపల్లె, తోట పాలెం, దమ్మనపల్లె పాతూర్లు ఉన్నాయి. అంతే కాక ఈ రహదారికి ఇరువైపులా దమ్మనపల్లె, సుంకేసులపల్లె ప్రాంత రైతులే కాకుండా బలి జకోటకు చెందిన రైతుల పొలాలు కూడా ఉన్నాయి. రైతుల వ్యవసాయాననికి సంబంధిం చి పొలాలకు ఎరువులు తీసుకెళ్లాలన్నా ఆ దారి గుండానే వెళ్లాల్సి ఉంది. వర్షాకాలంలో అయితే ఆ రహదారుల్లో ఉన్న గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడాల్సిందే. గతం లో మార్కెట్‌యార్డు నిధులు రూ.74లక్షలు మంజూరైతే కమిటీకి రుణాల కోసం ప్రయత్నం చేశారు. పెట్టుబడులు పెడితే అప్పులు తప్ప బిల్లులు వచ్చేలా లేవని అప్పట్లో కాంట్రాక్టర్లు కూడా వెనకడుగు వేశారు. దీంతో ఆ రోడ్డు అలాగే ఉండిపోయింది. పోరుమామిళ్ల చెరువు కట్టకు చాలా మంది ఆ దారి వెంటే వెళ్లేవారు కానీ ఆ రహదారి చూస్తే అధ్వాన్నంగా ఉంది. ఇక రంగసముద్రం పంచాయతీ పరిధిలోని ఆదిఆంృర?ధపాలెం వెళ్లే రహదారి నీటి గుంతల ను తలపిస్తున్నాయి. ఈ రహదారి వెంట రెడ్డి నగర్, టీచర్స్‌కాలనీ, ఎస్టీకాలనీ, ఆదిఆంధ్రపాలెంకు వెళ్లాలంటే గగనంగా మారింది. ఈ రోడ్డుకిరువైపులా ఎత్తయిన భవనాలు నిర్మించి న వారు తమ నివాసాల ముందు ఎత్తుగా మట్టి వేయడంతో పాటు ఇళ్లల్లోని నీరంతా రోడ్లపైకి వదిలేయడంతో నీటి గుంటలను తలపిస్తుంది. వర్షం వచ్చిందంటే ఎక్కడ గుంత ఉందో ఎక్కడసాఫీగా ఉందో తెలియని పరిస్థితి. స్కూలు బస్సులు, ఆటోలు, లారీలు నిత్యం ఈ రహదారి వెంట తిరుగుతుంటాయి. ఈ రహదారికి ఇరువైపులా డ్రైనేజీ కాల్వలు లేకపోవడమేనని స్థానికులు పేర్కొంటున్నారు. పీఆర్ ఏఈ ఏమన్నారంటే: గ్రామీణ రోడ్ల దుస్థితి విషయమై పంచాయతీరాజ్ ఏఈ సుబ్రమణ్యంను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, దమ్మనపల్లె పంచాయతీలోని నాలుగున్నర కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మం జూరైతే రహదారి సమస్య తీరుతుందన్నారు.

**నడవాలంటే నరకప్రాయం** దువ్వూరు మండలంలోని కొన్ని ప్రాంతాల్లో పంచాయతీరాజ్ రోడ్ల పరిస్థితి నడవాలంటే నరకప్రా యంగా ఉంది. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడిప్పుడే కొన్ని చోట్ల ఇవి బాగుపడుతున్నా మరికొన్ని చోట్ల వాటి బాగుకు క ృషి చేయాల్సి ఉంది. ప్రధానంగా మదిరేపల్లి నుంచి పెద్దసింగనపల్లె వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మేరకు రోడ్డు పరిస్థితి దారుణంగా ఉంది. ఏళ్ల తరబడి ఈ దారి బాగు గురించి ఎవరు పట్టించుకోకపోవడంతో గులకరాళ్లు తేలి వాహనదారులు వెళ్లాలంటే హడలిపోతున్నారు.. ఈ రోడ్డుకు ఇరువైపుల రైతుల పొలాలు ఉన్నాయి. వాటి దగ్గరకు వెళ్లేటప్పుడు ఇబ్బందులు తప్పడంలేదు. గుడిపాడు నుంచి మనేరాంపల్లె, పెద్దసింగనపల్లె, మదిరేపల్లె, అటు నుంచి బాలాయపల్లె, నీలాపురం, దువ్వూరు వరకు నిత్యం వాహనాలు తిరుగుతుంటాయి. ఇంతకు మునుపు రూ.14 లక్షలతో గ్రావెల్ రోడ్డు మంజూరైనా ఇది అమలుకు నోచుకోలేదు. ఇకనైనా అధికారులు స్పందించి కొత్త రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.



# బ్యాంకు రుణాలు రూ.21,047 కోట్లు..!

## మెట్రో రెండో దశకు అంతర్జాతీయ బ్యాంకుల నుంచి నిధులు

## 'జైకా'తో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ సంప్రదింపులు




హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించింది. వచ్చే ఎన్నికల్లోపు ప్రాజెక్టుకు సంబంధించి కనీసం 50 శాతం పనులైనా పూర్తి చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకుంది. నిధుల్లో తమ వాటాను ఇవ్వడంతోపాటు కేంద్రం, అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకొచ్చే రుణాల కోసం కసరత్తు చేస్తోంది. మెట్రో రెండో దశ పనులను పార్ట్-ఏ, పార్ట్-బీ కింద 8 కారిడార్లను ప్రతిపాదించి రూ.43,848 కోట్లు నిధులు కేటాయించారు. ఈ నిధుల్లో సింహభాగాన్ని అంతర్జాతీయ బ్యాంకుల నుంచి రుణంగా సేకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మొత్తం రూ.43,848 కోట్లలో 48శాతం అంటే రూ.21,047.04 కోట్ల ను అంతర్జాతీయ బ్యాంకుల నుంచి రుణాలుగా సేకరించనున్నారు. రెండు నెలల క్రితం జపాన్ పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు అక్కడి జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) ప్రతినిధులతో సమావేశమై నిధుల అంశంపై చర్చించారు. కేంద్రం ప్రభుత్వం డీపీఆర్‌కు అనుమతి ఇచ్చిన వెంటనే సాయం చేయాలని కోరారు. మరోపక్క, మెట్రో రెండో దశ పార్ట్-ఏలో ప్రతిపాదించిన 5 కారిడార్లకు కేంద్రం నుంచి అనుమతి పొందేందుకు ప్రభుత్వం క ృషి చేస్తోంది. కాగా, పార్ట్-ఏ, పార్ట్-బీ కింద చేపట్టనున్న పనులకు అవసరమైన నిధుల్లో 4శాతం.. అనగా రూ.1,753 కోట్లను పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) కింద సేకరించాలని అనుకుంటున్నారు. ప్రాజెక్టుకు అవసరమయ్యే మొత్తం నిధుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాను మినహాయిస్తే.. బ్యాంకులు, పీపీపీ కింద రూ.22,800 కోట్లు వరకు సేకరించనున్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద



మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టుల్లోకి వరద పోటెత్తుతోంది. పైనుంచి వస్తున్న వరద నీటితో జూరాల డ్యామ్ ఇప్పటికే నిండుకుండలా మారింది. ఈ సీజన్ లో రెండోసారి అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరుకుంటోంది. శ్రీశైలం డ్యామ్ నెమ్మదిగా నిండుకుంటోంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి 60,587 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందని అధికారులు చెప్పారు. అయితే, డ్యామ్ నుంచి ప్రస్తుతానికి నీటిని వదలడంలేదని తెలిపారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. శ్రీశైలం జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు, ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరిందని అధికారులు వివరించారు. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశామని చెప్పారు.

# యంగ్ పబ్లిషింగ్

ఎక్కువ మందిని తెలుగులో చదవడానికి ప్రోత్సహించడం అనే స్పష్టమైన లక్ష్యం నాది. సేపియన్ స్టోరీస్ మాతృ సంస్థగా, 'అజు పబ్లికేషన్స్' ఇంప్రింట్ 2022లో ప్రారంభమైంది. 2024లో మా పుస్తకాలలో ఒకటైన 'అమ్మ డైరీలో కొన్ని పేజీలు' నవల (రచయిత: రవి మంత్రి) కేవలం ఎనిమిది నెలల్లోనే 1.75లక్షల కాపీలు అమ్ముడై, భారతీయ భాషలన్నిటిలోనూ ఎక్కువగా అమ్ముడైన ఫిక్షన్ పుస్తకంగా పేరు తెచ్చుకుంది. కాంటెంపరరీ, రీజినల్ స్టోరీస్‌కీ, స్టోరీటెల్లింగ్‌కీ ఉన్న బలాన్ని నమ్మినందుకు ఒక నేషనల్ బెస్ట్ సెల్లర్‌ని ఇవ్వటంతోపాటు, వేలమంది తెలుగువాళ్లతో వారి మొదటి పుస్తకాన్ని చదివించాం. కొత్త తరం నుంచి కొత్త పాఠకులని తయారు చేశాం. పాఠకులు ఉన్నారనీ, వారి అభిరుచికి తగిన పుస్తకాలను వాళ్లవరకు చేర్చాల్సిన పని పబ్లిషర్లదేననీ ఈ విజయం మాకు నేర్పింది. మేము ఇప్పటిదాకా ప్రచురించిన 23 పుస్తకాల్లో మధురాంతకం నరేంద్ర, వసీరా, అఫ్సర్, పూడూరి రాజిరెడ్డి, చిలుకూరి రామ ఉమామహేశ్వర శర్మ, వి. రాజారామ్మోహనరావు, శాంతి ప్రబోధ వంటి సీనియర్ రచయితలతోపాటు నేటి సాహిత్య సంభాషణను మారుస్తున్న రవి మంత్రి, మల్లికార్జున్, ఎస్.ఎం. గౌస్, ఇందుకూరి సీతారామరాజు, సాయి కౌలూరి, సాంబశివ తడవర్తి, అఖిల కొనకంచి, ప్రసాద్ రామతోట, శ్రీకాంత్ మిర్యాల, హర్షవర్ధన్ వంటి కొత్త రచయితలు కూడా ఉన్నారు. ఇతర భాషల నుంచి తెలుగులోకి, తెలుగు నుంచి ఇతర భాషల్లోకి అనువాదాలు ప్రచురించడంపైన కూడా దృష్టి పెడుతున్నాం. తెలుగు భాషను అక్కున పెట్టుకుంటూనే స్థలకాలాలకు అతీతంగా ఎదిగే ఒక సాహిత్య ఒరవడి సృష్టించాలనే ఉత్సాహంతో ముందుకెళు_న్నాం.

**కొత్త తరానికి సరికొత్త అనువాదాలు**

ఒక కాలంలో తెలుగు నేలను రష్యన్ సాహిత్యం ప్రభావితం చేసినట్టుగా మరే సాహిత్యం చేయలేదు. ఇది రెండు మూడు తరాలను ప్రగతిశీల సాహిత్యం వైపు తీసుకువచ్చింది. అదే ప్రభావం నా మీదా ఉంది. అనువాద సాహిత్యంలో ఉండే భాష నాకు నచ్చేది, కానీ తరువాత నాకు కొత్తగా పరిచయమైన వాళ్ళకు ఆ పుస్తకాలు ఇచ్చి చదవమని అన్నప్పుడు 'ఈ భాష అర్థం కాలేదు' అని పక్కన పెట్టేశారు. కాలంతో పాటుగా భాషలో కూడా వచ్చిన మార్పు వల్ల అప్పటి భాషా పదాలని ఈనాటి పిల్లలు అందుకోలేక ఇబ్బంది పడుతున్నారనిపించింది. వాటిని సరిచేసి ఈ తరానికి ఆ సాహిత్యం అందించడానికి చేసిన ప్రయత్నమే ఎన్నెలపిట్ట పబ్లికేషన్స్. ప్రచురణ లోకి వచ్చిన తరవాత ఒక్క కాల్పనిక సాహిత్యం మాత్రమే ప్రచురించాలి అనుకోవడం లేదు. ఫిక్షన్‌తో పాటు సామాజిక విషయాలను అర్థం చేయించే పుస్తకాలూ కూడా అంతే అవసరం. అందులో భాగంగా అంబేద్కర్ 'కులం పుట్టుక %--% నిర్మూలన' పుస్తకం తీసుకువచ్చాం. ఇది ఐదువేల కాపీల వరకు అమ్ముడైంది. అంతమంది కొత్త పాఠకులకు అంబేద్కర్ రచనని అందించామనీ, ఆయన కృషిని జనాలకు మరింత దగ్గర చేసే ప్రయత్నంలో మేమూ చిన్న అడుగు వేశామనీ తృప్తి కలిగింది. రాబోయే ఈ సంవత్సర కాలంలో సాహిత్య విమర్శ, యువ కవుల కవిత్వం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం. దేశీయ, బయట దేశాల సాహిత్యాన్ని, సామాజిక విషయాలు అర్థం చేయించే సాహిత్యాన్ని పాఠకులకు దగ్గర చేయా లన్నదే ఎన్నెలపిట్ట ఆలోచనా, ప్రయత్నమూ కూడా.

**నేటివ్ సృజనాత్మకతని దొరకబుచ్చుకునే గోస**

ముద్దుకృష? గారి వలే వచన కవిత్వానికి పరిమితమై 'వైతాళికులు' వంటి మరొక సంపుటి అచ్చు వేయాలని కుతూహల పడ్డాం. సంపాదకత్వం మాదేనన్నమాట. అందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో మనమే ఆ పని చేద్దామనుకుని 2021లో 'హెూరు'ను ప్రారంభించాం. ఆలస్యమైనా అది అచ్చుకు సిద్ధమైంది. కొత్తగా రాస్తూన్న వాళ్ళ కవిత్వాన్ని ప్రచురించాలన్నది మరొక బలీయమైన కోరిక. 'గాంధారి వాన', '1818' వంటి మా రచనలు గాక 'మా నాయిన పాట' (సుంకర గోపాలయ్య), 'గచ్చెంసెట్టుకి అటూ ఇటూ' (పాయల మురళీకృష?), 'ఇయ్యాల ఊళ్ళో' (గూండ్ల వెంకట నారాయణ), 'కుందుర్తి కవిత్వం' కవిత్వ సంపుటాలతోపాటు, 'ఆల్టర్ ఈగో' (బహుశా వేణుగోపాల్) కథల సంపుటి ప్రచురించాం. పాపులిజం కన్నా కాలానుగుణమైన నేటివ్ సృజనాత్మకతని దొరకబుచ్చుకునే గోస పడుతున్నాం. ప్రచార సంరంభాల కన్నా భావజాల సారూప్యత ఉన్న మిత్రుల సహకారంతో ముందుకు వెళు_?న్నాం. ఒన్%--%-టూ%--%-ఒన్ కాంటాక్టే మా పుస్తకాల పంపిణీకి కీలకం. కుందుర్తి సమగ్ర కవిత్వం పూర్తిగా అమ్ముడుపోవడం ఈ తరం చదువరితనానికి నిదర్శనం. జి. వెంకటకృష? సమగ్ర కవిత్వ సంపుటి, ఫైజ్ అహ్మద్ ఫైజ్ కవిత్వానికి జి.ఎన్. సాయిబాబా అనువాదం, పెళ్ళూరు సునీల్ కవిత్వ సంపుటి, ఒక కవిత్వ విమర్శ వ్యాసాల సంకలనం... మొదలైనవి ప్రచురించే పనిలో ఉన్నాం. ఈ పని మొత్తానికీ నాటి 'కవిత్వం ప్రచురణలు' త్రిపురనేని శ్రీనివాస్ మాకు ఎప్పటికీ సూర్తి.

**చరిత్రలో ఈ కాలాన్ని నిలిపే రచనలు తేవాలన్నది లక్ష్యం**

"నువ్వు చదవాలనుకున్న పుస్తకం ఎవరూ రాయకపోయుంటే, నువ్వే రాయి" అన్న టోనీ మారిసన్ ఉవాచనే "నువ్వు చదవాలనుకుంటున్న పుస్తకం ఎవరూ వేయకపోతుంటే నువ్వే అచ్చేయ్" అని మాకు ప్రేరణగా మార్చు కున్నాం. మన చుట్టూ జరుగుతున్న కథనాలు, మనం అణచిపెట్టినా బయటకు పొంగుకొచ్చే భావోద్వేగాలు, మనం ఊహించడానికే హడలుతున్న భవిష్యత్తు దారుణాల అంచనాలు, మన గతాన్ని ప్రస్తుతంలోకి తీసుకొచ్చే అనువాదాలు... చరిత్రలో ఈ కాలాన్ని నిలుపుతూ ఇప్పటివారు మాత్రమే చేయగల రచనలు... ఇలాంటి పుస్తకాలు మా లక్ష్యం. చేతి లోకి తీసుకోవాలనిపించే కవర్ డిజైన్, కళ్ళకు ఇంపుగా ఉండే అక్షరాలు, చదివేసి పక్కకు పెట్టేశాక కూడా లోలోపల తిరుగాడే కథలు, కథనాలువీటి చుట్టూనే మా తాపత్రయం అంతా! ద్రవ్యోల్బణం ఎంత గిచ్చుతున్నా అబ్బా- అయ్యో అనుకుంటూ సాగిపోతూ, పుస్తకాల కొనుగోలు విషయంలో మాత్రం "పేజీకి ఇంతకన్నా పెట్టేది లేదు" అని బుసలు కొట్టే సమాజం మనది కాబట్టి, రేటుని ఒక రేంజ్ దాటనివ్వకుండా ఉంచడానికి పడే తంటాలు వేరే. మూడేళ్ళల్లో ఎనిమిది పుస్తకాలు తెచ్చాం. మంటో, అమృతా ప్రీతమ్, హమీద్ దల్వాయి, నైనా దేవి, విద్యా రావ్?లను తెలుగు పాఠకులకు మాదైన రీతిలో పరిచయం చేశాం. ముళ్ళపూడి శ్రీదేవి, అక్కినేని కుటుంబరావు రచనలుబీ ఓల్గా, పూరి?మ చేసిన అనువాదాలు ప్రచురించాం. ఈ ఏడాది తమిళ, కన్నడ, ఇంగ్లీష్ రచనల అనువాదాలు తెస్తున్నాం. అందులో ఒక గ్రాఫిక్ నవల కూడా ఉంది! ఒక పాపులర్-సైన్స్ పుస్తకం కూడా రాబోతుంది. అంతర్జాతీయ ప్రచురణల అనువాదం తీసుకోవాలన్న ప్రయత్నాలూ జరుగుతున్నాయి.

**బతుకు లోంచి రాలిన శకలమైతే చాలు**

ఎందుకు ఇదంతా? అంటే, సరైన సమాధానం లేదు. కానీ కారణాలున్నాయి. చెల్లాచెదురవుతోన్న కాలాన్ని కుప్పగా పోసుకోడానికి ఇదో మార్గంగా అనిపించిందేమో. ఇష్టమైన వ్యాపకం కనుక, ఇటు రావాలనిపించిందేమో. కానీ, స్పష్టంగానే ఉన్నాం. అనవసరాన్ని వడపోసి, అవసరాన్ని మాత్రమే మీ ముందుకు తెస్తాం. అక్షరదోషాలూ, అన్వయదోషాలూ లేని నిఖార్సైన పుస్తకాన్ని చేతిలో పెడతాం. ఎలాంటి పుస్తకాలు వేయాలన్న ప్రశ్న వేసుకున్నాం. పుస్తకం లోని ఏదో ఒక సందర్భం... భూమ్మీద ఉన్న సమస్త అసమానతల్లోని ఏదో ఒక అసమానతకు ఎదురు నిలబడాలి. ఏ డిస్క్రిమినేషనూ లేని హాయిని పంచాలి. జానాల పట్టింపు లేదు. రేషనల్‌గా ఉంటే చాలు, బతుకులోంచి రాలిన శకలమైతే చాలు. ఈ లోకం ఎవరికి అన్యాయం చేసిందో, ఎవరినైతే మాట్లాడకుండా చేసిందో... వాళ్ళని అచ్చులో ఉంచడమే మా ప్రాధాన్యత. ఈ ఏడాదే తొలి ప్రయత్నంగా కొత్త రచయితలు శరత్ %--% మెట్ల కలిసి రాసిన 'తిమ్మిరి బిళ్లలు %--% తొడపాశాలు' పుస్తకం వేశాం. రెండు ఎడిషన్లు అయిపోయాయి. ఇటీవలే ఝూన్సీ పాపుదేశి అనువాదం చేసిన నవలను 'పరువు' పేరుతో ప్రచురించాం. ఈ నవలది బాధితుల పక్షం, బలమైన గొంతు. అత్యంత త్వరలో సుజాత వేల్పూరి 'పల్నాడు కథలు' రెండో ఎడిషనూ, బండ్లమూడి స్వాతికుమారి కథలూ, మానస చామర్తి వచనమూ రాబోతున్నాయి.

**అమ్మాయిల నుంచి మరిన్ని పుస్తకాలు రావాలి**

నేను 'లెటర్స్ టు లవ్', 'కడలి కథలు', 'చిక్ లిట్' అనే మూడు పుస్తకాలు రాసాను, 'మస్టర్డ్' అనే పుస్తకానికి సంపాదకత్వం వహించాను. ఒకరోజు తెలుగులో మహిళా పబ్లిషర్స్ ఎవరున్నారు అని లిస్ట్ తీస్తే నాకు కనబడిన అంకె నన్ను షాక్‌కి గురి చేసింది. మహిళలు ఎక్కువమంది ఈ రంగంలో దిగే ధైర్యం చేయట్లేదు అనే విషయం అర్థమైంది. మరి నా దగ్గరకు ఆడపిల్లలు వచ్చి, "అక్కా మేము ఒక పుస్తకం రాశాము, దీన్ని పబ్లిష్ ఎలా చేయించాలి" అని అడిగినప్పుడు, అరే నేనూ ఒక పబ్లిషర్‌ను అయితే, నాలాంటి ఇంకెంతో మంది రైటర్స్, ముఖ్యంగా అమ్మాయిలకు కొన్ని మంచి పుస్తకాలను బయటకు తీసుకురావడంలో సాయం చేసినదాన్ని అవుతాను కదా అనిపించింది. 'కడలి రైట్స్ అండ్ పబ్లికేషన్స్' అనే ప్రచురణ సంస్థని 2024లో స్థాపించాను. నా ఉద్దేశ్యం ఒకటే, మంచి పుస్తకాలు, ముఖ్యంగా అమ్మాయిల నుంచి మరిన్ని మంచి పుస్తకాలు తీసుకురావాలి. వాళ్ల రాయల్టీలు వాళ్ళకి ప్రతి పైసా అందించాలి. పుస్తకం క్వాలిటీలో రాజీ పడకుండా పని చేయాలి. వచ్చే బుక్ ఫెయిర్ లోపు మా 'కడలి రైట్స్ అండ్ పబ్లికేషన్స్' నుంచి కనీసం పది పుస్తకాలైనా తీసుకురావాలనుకుంటున్నాం. రచనలకు, ముఖ్యంగా అమ్మాయిలకు ఇదే మా ఓపెన్ ఇన్విటేషన్. మంచి కంటెంట్ ఉంటే, అక్షరరూపం ఇవ్వండి. పుస్తకరూపం మేమిస్తాం.

**'ఫ్రీవర్స్ ఫ్రంట్' మరుగున పడకూడదని...**

తాతగారు కుందుర్తి ఆంజనేయులు, శీలా వీర్రాజు కలిసి 'ఫ్రీవర్స్ ఫ్రంట్ ప్రచురణలు' మొదలుపెట్టారు. దాన్ని మరుగున పడనివ్వకుండా చూడాలని నాకు గట్టిగా ఉంది. నా కవితా సంపుటి 'జస్ట్ ఏ హౌజ్ వైఫ్' ఫ్రీవర్స్ ఫ్రంట్ పబ్లికేషన్స్ పేరు మీద గత ఏడాది ప్రచురించాను. అలాగే నేనూ, శీలా సుభద్రాదేవి గారు నడుపుతున్న వాట్సాప్ గ్రూప్‌లో బహుమతి కవితల్ని 'ఆనవాళ్లు 2023' పేరుతో ప్రచురించాం. ప్రతీ ఏడాది ఇలాంటి సంకలనం తేవాలని ఉంది. కవిత్వం కోసం ఎప్పుడూ నిరంతరాయంగా పని చేయాలని, యువకవులతో శక్తివంతమైన కవితా సంపుటులు తేవాలన్నది నా ఆకాంక్ష.

**ఫ్రీవర్స్ ఫ్రంట్,**

**నాన్న నమ్మిన విలువలకు అంకితంగా...**

జ్ఞానాన్ని పంచడానికే బతికిన మా నాన్న ఎం.ఎస్. భాస్కర్ అకాల మరణం తర్వాత ఆయన జ్ఞాపకంగా ఈ బాలా బుక్స్ పబ్లికేషన్స్ సంస్థను ఇదే ఏడాది జనవరిలో స్థాపించాను. ఇది ఆయన నమ్మిన విలువలకు అంకితమైనది. ఈ ప్రచురణ సంస్థ ద్వారా పిల్లలకు అవసరమైన సాహిత్యం, తెలుగులో మరచిపోతున్న క్లాసిక్ రచనలు, వేరే భాషలలో ఉన్న అమూల్యమైన రచనలను తెలుగులోకి అనువదించి ప్రచురిస్తూ వస్తున్నాం. ప్రారంభించిన ఐదు నెలల్లో పెద్దల సాహిత్యంలో 13 పుస్తకాలు, పిల్లల సాహిత్యంలో 25 పుస్తకాలు ప్రచురించాం. పురిపండా అప్పలస్వామి, వి. ఆర్. రాసాని, జి. సి. జీవి, ఎం. జయదేవ్, దినేష్ వంటి రచయితలు రచనలు ఇందులో ఉన్నాయి. తమిళంలో రచయిత ముత్తునాగు రాసిన చారిత్రక నవల 'సుళుందీ'ను తెలుగులో మేమే మొదటిసారిగా ప్రచురిస్తున్నాం. వీటితో పాటు రాబోయే కాలంలో మరో 20 పుస్తకాలను పాఠకులకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

**కంటెంట్ బాగుంటే చాలు, కొత్త పాత తేడా లేదు**

2023లో మా తొలి పుస్తకంగా పూరి జగన్నాథ్ సినిమాల పైన 'పూరి.. ది పవర్ హౌస్' అన్న పుస్త కాన్ని పబ్లిష్ చేసే క్రమంలో మాకు ఎదురైన ఎన్నో ఇ బ్బ ం దు లన్నీ దృష్టిలో ఉంచు కొని, కొత్త రచయితలు అలాంటి ఇబ్బందులు పడ కుండా ఒక ప్రచురణ సంస్థ ద్వారా వారికి అండగా ఉండాలని, 'ఝాన్సీ పబ్లికేషన్స్' మొదలుపెట్టాం. ఇప్పటి వరకు నాలుగు పుస్తకాలను ప్రచురించాం. మాకు కంటెంటే కీలకం. కంటెంట్ బాగుంటే కొత్త, పాత తేడా లేకుండా అందరి పుస్తకాలూ వేయడానికి సిద్ధం. రచయిత చెప్తున్న అంశమేమిటి, దాన్ని ఎలా చెప్తున్నారు, అది పాఠకులకు ఏ మేరకు చేరుతుందనే అంశాలను ఆలోచిస్తాం. మేము ప్రచురించిన 'ఎర్ర మల్లెలు' నవలలో స్త్రీ రుతుక్రమ అంశాలు, వైవాహిక జీవితంలో స్త్రీ ఎదుర్కొనే సమస్యలను అర్థవంతంగా చెప్పేందుకు రచయిత్రి దాసరి రోజారాణి ప్రయత్నించారు. పదకొండుమంది రచయితల మా 'చౌరస్తా' కథా సంకలనంలో ఒక్కో రచయిత ఒక్కో భిన్నమైన అంశాన్ని కథగా మలిచారు. పాలగిరి విశ్వప్రసాద్ 1989 నుంచి రాసిన కథల్ని 'నల్లరేగడి నేలల్లో' అనే కథాసంపుటిగా తీసుకొచ్చాం. ఈ ఏడాది నరేష్కుమార్ సూఫీ, సిద్ధార్థ కట్టా, రవీంద్ర రావెళ్ళ, సాయి వంశీ, గూండ్ల వెంకట నారాయణ మొదలైన రచయితల మొదటి నవలలతోపాటు, కొత్త రచయితల రచనలు కూడా తీసుకురాబోతున్నాం. మహిళా ప్రచురణకర్తగా ప్రత్యేకమైన ఇబ్బందులేమీ నేను పడలేదు. ప్రచురణ రంగం లోకి అడుగుపెట్టిన తర్వాత అందరూ పడే ఇబ్బందులే నేనూ పడ్డాను. ఆ క్రమంలో కొత్త విషయాలెన్నో నేర్చుకున్నాను.

# ఇదేం తీరు?

**- పాత సివిల్ కాంట్రాక్టర్‌ని కాదని కొత్తవారికి పనుల అప్పగింత**

**- నిబంధనల మేరకు టెండర్ పొందిన వ్యక్తికి మొండిచేయి**

**- జేఎన్‌టీయూ మరో వివాదస్పద నిర్ణయం**

**-వర్సిటీ అధికారుల తీరుపై విమర్శలు**




విజయనగరంలోని జేఎన్‌టీయూ మరో వివాదస్పద నిర?యం తీసుకుంది. గత 12 ఏళ్లుగా కళాశాలలో వివిధ సివిల్ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌ను కాదని, నిబంధనలకు వ్యతిరేకంగా కొత్త కాంట్రాక్టర్లను రంగంలోకి దింపింది. వారికే సివిల్ పనులు అప్పగించేందుకు నిర?యం తీసుకుంది. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి జేఎన్‌టీయూలో సివిల్ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతుంది. అయితే, ఈ నిబంధనలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో టెండర్ పొందిన పాత కాంట్రాక్టర్‌ను కాదని, ఈ ఏడాది సివిల్ పనుల కాంట్రాక్ట్‌ను కొత్తవారికి ఇచ్చేందుకు జేఎన్‌టీయూ అధికారులు నిర?యించారు. అదేంటని అడిగితే ఇది కమిటీ నిర?యమని చెబుతున్నారు. త్రీమ్యాన్ కమిటీలో వీసీ, రిజిస్ట్రార్, ఈఈలు ఉన్నారు. ఆన్‌లైన్ టెండర్ ఖరారు చేసి, డాక్యుమెంట్లు సమర్పించిన తరువాత సదరు కాంట్రాక్టర్‌ని తొలగించే అధికారం కమిటీకి ఉందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై పాత కాంట్రాక్టరు న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధపడుతున్నట్టు సమాచా రం. ఈ విషయమై విశ్వవిద్యాలయం ఈఈ వేణుగోపాలరాజుని వివరణ కోరేందుకు ఫోన్లో సంప్రదించగా ఆయన అందుబాటులో లేరు.

**వరుస వివాదాలు..** ప్రస్తుతం విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ వీసీ లేరు. ఇన్‌చార్జి వీసీగా ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి కొనసాగుతున్నారు. అయితే, జేఎన్‌టీయూ తీసుకుంటున్న నిర?యాలు వివాదస్పదమవుతున్నాయి. గతంలో ఒక సీనియర్ అధ్యాపకుడు బాబులును విజయ నగరం నుంచి కాకినాడకు ఆకస్మికంగా బదిలీ చేశారు. ఇది వివాదస్పదం కావడంతో తిరిగి బదిలీ ఉత్తర్వులు వెనక్కి తీసుకున్నారు. అంతకముందు కళాశాలలో ఔట్ సోర్సింగు ఉద్యోగుల పదోన్నతులు, వారి జీతాలు పెంపు తదితర విషయాలు కూడా వివాదాస్పదమయ్యాయి.

# డిఫెన్స్‌లో వైసీపీ అధినాయకత్వం..



అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (%ూ ఱఙ్తుఱఅ వీశీష్ణుఱఅ =వుఎుఎ%) సత్తెనపల్లి నియోజకవర్గంలో ఈ నెల 18వ తేదీన పర్యటించారు. వైసీపీ నేత నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని జగన్ పరామర్శించారు. అయితే జగన్ పర్యటన సందర్భంగా ఫ్యాన్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. ఈ సమయంలో జగన్ కారు కిందపడి సింగయ్య అనే వైసీపీ కార్యకర్త మృతిచెందాడు. ఈ ఘటనతో వైసీపీ అధినాయకత్వం డిఫెన్స్‌లో పడింది. డ్యామేజ్ కంట్రోల్ చర్యలు ఎలా తీసుకోవాలో తెలియక దిక్కు తోచని స్థితిలో వైసీపీ అధినాయకత్వం ఉంది. ఫేక్ ప్రచారం చేసినా జనం నమ్మరనే నిర్ధారణకు వైసీపీ సీనియర్ నేతలు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనపై ఫ్యాన్ పార్టీ సీనియర్ నేతలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, పేర్ని నాని, జోగి రమేష్, వెలంపల్లి శ్రీనివాసరావు తదితర నేతలు స్పందించలేదు. కార్యకర్తల్లో పార్టీ అధినేత జగన్‌పై నెగిటివ్ ప్రభావం పడిందనే భావనలో ఆ పార్టీ సీనియర్లు ఉన్నారు. రప్పా రప్పా కామెంట్లను కూడా జగన్ సమర్థించడంపైనా సీనియర్ నేతలు అసంతృప్తిలో ఉన్నారు. పార్టీని నడిపే విధానం ఇది కాదంటూ ఇంటర్నల్ చర్చల్లో వైసీపీ సీనియర్లు వాపోతున్నారు. జరుగుతున్న పరిణామాలతో పాటు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల చేస్తున్న కామెంట్లు పార్టీని మరింత డ్యామేజ్‌ని చేస్తున్నాయని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు. వైసీపీకి గుండా, రౌడీ పార్టీ ఇమేజ్ వస్తోందంటూ ఫ్యాన్ పార్టీ సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చదువుకోమంటే తనువు చాలించింది

చదువుకోమని తల్లి గట్టిగా మందలించడంతో మనస్తాపానికి గురైన కుమార్తె ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఫ్యానుకు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని గోళ్ళవిడిపి గ్రామంలోని ఎస్సీ పాలెంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వెంకటమ్మకు కొలుకుల గ్రామానికి చెందిన బరిగెల సాలవయ్యతో వివాహం అయ్యింది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. 10 ఏళ్ల కిందట భార్యాభర్తలు పలు కారణాల రీత్యా దూరంగా ఉంటున్నారు. అయితే స్వగ్రామం అయిన గోళ్ళవిడిపిలో కూతురు బరిగెల శైలమ్మ(16)తో తల్లి ఉంటూ జీవనం సాగిస్తుంది. శైలమ్మ 8 వతరగతి వరకు ఎర్రగొండపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించింది. తల్లి కష్టాన్ని, ఆర్థిక ఇబ్బందులను చూసి శైలమ్మ మధ్యలోనే చదువు మానుకొని తల్లితో కూలి పనులకు వెళుతోంది. అయితే గత కొన్ని రోజులుగా తల్లి వెంకటమ్మ కుమార్తె శైలమ్మను చదువుకోవాలని ఒత్తిడి చేస్తోంది. అలాగే శుక్రవారం కూడా చదువుకోవాలని గట్టిగా మందలించి పనుల నిమిత్తం తల్లి ఎర్రగొండపాలెం వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన కుమార్తె ఇంట్లో ప్యానుకు చున్నీతో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. మృతురాలి సోదరుడు యోలిషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ సీహెచ్ ప్రభాకరరావు, ఎస్సై పి. చౌడయ్యలు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అప్పుల బాధతో ఇద్దరు అన్నదాతల ఆత్మహత్య

వ్యవసాయం కలిసిరాక, అప్పులు తీర్చే మార్గం కనిపించక ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. జనగామ జిల్లా జనగామ మండలం శామీర్‌పేటలో చాపల భాస్కర్(40), స్రవంతి దంపతులు తమకున్న రెండెకరాలు సాగు చేసుకుంటూ, టీస్టాల్ నడుపుతూ జీవిస్తున్నారు. తన ఇద్దరు కుమార్తెల వివాహం కోసం భాస్కర్ రూ.6 లక్షల వరకు అప్పులు చేశాడు. వ్యవసాయం కలిసి రాకపోవడం, అప్పులు పెరిగిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన భాస్కర్ ఆదివారం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అలాగే, హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరుకు చెందిన కుమ్మరి ప్రతాప్(35) పంటలు సరిగ్గా పండక, అప్పులు పెరిగిపోయి ఈ నెల 21న గడ్డి మందు తాగాడు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు.



# మళ్లీ మందగించిన రుతుపవనాలు

**హిందూ మహాసముద్రం నుంచి తగ్గిన తేమగాలుల రాక**

**ఏపీ, తమిళనాడుల్లో వేసవి పరిస్థితులు**

**ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల్లో వేసవి పరిస్థితులు**

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు మళ్లీ పూర్తిగా మందగించాయి. ఎండాకాలం తరహాలో వేడిగాలులు, ఉక్కపోతతోపాటు పగటి ఉష్ణో?గ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. ఎండ తీవ్రతకు వాతావరణ అనిశ్చితి నెలకొని పలుచోట్ల పిడుగులు, ఉరుములు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి తప్ప రుతుపవనాల ప్రభావం లేదని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. నాలుగైదు రోజుల నుంచి మధ్య, తూర్పు, వాయవ్య భారతంలో రుతుపవనాలు విస్తరించాయి. దానికి అనుకూలంగా బిహార్, ఉత్తరప్రదేశ్‌లో అల్పపీడనం కొనసాగుతోంది. బంగాళాఖాతం నుంచి తేమగాలులు మధ్యభారతం మీదుగా వీస్తుండంగా.. మధ్య, తూర్పు, వాయవ్య, పశ్చిమ భారతంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల్లో అనేకచోట్ల రుతుపవనాలు మందగించడంతో వేసవి పరిస్థితులు నెలకొన్నాయి. రుతుపవనాలకు బలం చేకూరేలా హిందూ మహా సముద్రంలో మేడిన్ జూలియన్ ఆసిలేషన్ (ఎంజేవో) రెండు వారాల నుంచి బలహీనంగా ఉంది. హిందూ మహాసముద్రం నుంచి తేమగాలుల రాక తగ్గి, రుతుపవనాలు దక్షిణ భారతంలో పెద్దగా ప్రభావం చూపడం లేదని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వచ్చే నెలలో చాలా రోజుల వరకు హిందూ మహా సముద్రంలో రుతుపవనాలకు అనుకూలమైన వాతావరణం పెద్దగా బలపడకపోవచ్చుని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ అంచనా వేసింది. కాగా.. ఈ నెల 25 నాటికి పశ్చిమ బెంగాల్ పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం ఆవరిస్తుందని, అల్పపీడనం ఏర్పడుతుందని నిపుణులు తెలిపారు.

# నేడు వైసీపీ యువత పోరు

### సింగయ్య మరణాన్ని కప్పిపుచ్చేందుకే! ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ ఎత్తు

మాజీ సీఎం జగన్ రెంటపాళ్ల పర్యటనకు వెళ్తుండగా.. ఆయన కారు వైసీపీ కార్యకర్త సింగయ్యను తొక్కేసిన ఘటన కలకలం రేపుతోంది. అక్కడ రప్పా రప్పా నరుకుతామని ప్లకార్డులు పెట్టిన కార్యకర్తను జగన్ వెనకేసుకురావడంపైనా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఈ వ్యవహారం నుంచి జనం ద ృష్టి మళ్లించడానికి ఆయన ఆకస్మికంగా సోమవారం 'యువత పోరు'కు పిలుపిచ్చారు. నిరుద్యోగ భ ృతి హామీని సీఎం చంద్రబాబు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు చేపట్టాలని వైసీపీ శ్రేణులను ఆదేశించారు.

**నాడు డీఎస్సీ తుస్సు** అధికారంలోకి వస్తే ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని 2019 ఎన్నికల సమయంలో జగన్ ప్రకటించారు. మెగా డీఎస్సీ వేస్తాననీ హామీ ఇచ్చారు. కానీ ఆ ఐదేళ్లలో ఏమీ చేయలేదు. ఎన్నికలను ద ృష్టి లో పెట్టుకుని 2023లో డీఎస్సీ ప్రకటించారు. కానీ ముందుకెళ్లలేదు. జగన్ చేసిన మోసానికి ఆ ఏడాది పట్టభద్రుల నియోజకవర్గ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడింటికి 3 నియోజకవర్గాల్లోనూ వైసీపీ పరాజయం పాలైం ది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ప్రజలు ఓడించారు. చంద్రబాబు సీఎం అయ్యాక 16వేలకుపైగా పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో యువత పోరుకు జగన్ పిలుపివ్వడం వైసీపీ శ్రేణులకు మింగుడుపడడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అక్రమాలు, స్కాంలపై కేసులు, అరెస్టులు, జైలు కష్టాలతో కొందరు వైసీపీ ముఖ్య నేతలు, మాజీ/ప్రస్తుత అధికారులు విలవిలలాడుతున్నారు. గంజాయి, బెట్టింగ్ ముఠాలకు దన్నుగా



ఆయన చేస్తున్న పరామర్శలు, పర్యటనల్లో వైసీపీ మూక చేస్తున్న అరాచకాలతో జనం ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అన్నిటికీ మించి మద్యం స్కాం దర్యాప్తు క్రమంగా తాడేపల్లి ప్యాలెస్ దిశగా కదులుతుండడంతో జగన్ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. సహనం, నిస్ప ృహతో చివరకు క్రిమినల్స్‌ను సైతం సమర్థించే స్థితికి చేరుకున్నా రు. ఆయన వైఖరిని జాతీయ మీడియా సంస్థలు కూడా తప్పుబట్టడంతో షాకయ్యారు. టీడీపీ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ఇచ్చే పరిస్థితి లేదని.. మహిళల్లో సీఎం చంద్రబాబుపై తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఆశించిన జగన్‌కు నిరాశే ఎదురైంది. ఇంట్లో ఎందరు పిల్లలున్నా రూ.13 వేల చొప్పున ప్రభుత్వం జమచేయడం తట్టుకోలేకపోతున్నారు. గతంలో జగన్‌ను ఎవరైనా విమర్శిస్తే మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, కొడాలి నాని, రోజా, గుడివాడ అమర్నాథ్ వంటివారు మీడియా ముందుకొచ్చి చంద్రబాబుపై దుమ్మెత్తిపోసేవారు. ఇప్పుడు అడపాదడపా పేర్ని మైకు ముందుకొస్తున్నా.. నకిలీ పట్టాల వ్యవహారం మెడకు చుట్టుకోవడంతో.. ఆయన కూడా పెద్దగా చప్పుడు చేయడం లేదని వైసీపీ వర్గాలు అంటున్నాయి. అటు చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కాకపోవడం.. పార్టీ భవిష్యత్ క్రమంగా ప్రశ్నార్థకమవుతుండడంతో నేతలు, శ్రేణులకు దిశానిర్దేశం చేయడానికి బుధవారం వైసీపీ ఎమ్మెల్యేలు.. అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులతో జగన్ సమావేశం ఏర్పాటు చేశారని అంటున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమ్మేళనాలు పురందేశ్వరి




దేశాభివ ృద్ధి, అందరి సంక్షేమమే ప్రధాని మోదీ ధ్యేయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యాఖ్యానించారు. దళిత సమ్మేళనాలు నిర్వహించి ఆయా వర్గాలకు మోదీ ప్రభుత్వం చేసిన మేలు వివరించనున్నట్లు తెలిపారు. పదకొండేళ్లుగా 'సబ్ కా సాథ్' పాలన అందిస్తున్నారని కొనియాడారు. విజయవాడలో ఆదివారం ఎస్సీ మోర్చా రాష్ట్ర స్థాయి సమావేశం గుడిసె దేవానంద్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో పురందేశ్వరితోపాటు ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ భోలా సింగ్ పాల్గొన్నారు.

%ఇశీఎవ 'ఌాఅఌప్తతీఋ౹ాతీఋఇవంప్త ' ఎఱఓఋఋప్రుతీఋఎ ాశీబ ప్టుజవ్ శీ ఎశీజవ!

%కదలక తప్పదు!

%ాదీచీ ,ాబఎశ్రీఅంప్త ఋఖ్వ – జీబఅ 22 , 2025 ఎ 11:59ాపీ

%సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులను బదిలీ చేయనుంది. ఈ నెల 30లోగా ప్రక్రియను పూర్తిచేయాలని నిర?యించింది.

# ఢీకొట్టింది జగన్ కారే

### డ్రైవర్ ఏ1, జగన్ ఏ2గా కేసు నమోదు
### కారులో ఉన్న పీఏ, వైవీ, పేర్ని, రజనిపైనా..
### వీడియోల ఆధారంగా నిందితుల గుర్తింపు
### కారు టైరు కింద వ్యక్తి పడ్డారని చూసీ పట్టించుకోని జగన్, వైసీపీ నేతలు
### న్యాయ సలహాతో కేసు నమోదు: ఎస్పీ
### సింగయ్యను ఢీకొట్టింది జగన్ కారే
### మాజీ సీఎంను ఏ-2గా చేర్చిన పోలీసులు
### కారు డ్రైవర్, పీఏ, వైవీ, పేర్ని, రజనిపైనా కేసు
### గుంటూరు ఎస్పీ సతీశ్‌కుమార్ ప్రకటన
### తాజాగా లభించిన ఆధారాలతో 105, 49 సెక్షన్ల కింద మార్పు
### వీడియోల ఆధారంగా నిందితుల గుర్తింపు
### న్యాయ సలహాతో కేసు నమోదు: ఎస్పీ

జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఈ నెల 18న గుంటూరు నగర శివారు ఏటుకూరు బైపాస్ రోడ్డు వద్ద జగన్ కారు ఢీకొని తొక్కుకుంటూ పోయిన ఘటనలో వైసీపీ దళిత కార్యకర్త సింగయ్య మరణించడానికి మాజీ సీఎం జగన్ సహా ఆరుగురు కారణమని పోలీసులు ప్రకటించారు. ఈ కేసులో ఆయన్ను ఏ-2గా చేర్చారు. కారు డ్రైవర్ రమణారెడ్డి (ఏ-1), జగన్ పీఏ కె.నాగేశ్వరరెడ్డి (ఏ-3), ఎంపీ వైవీ సుబ్బారెడ్డి (ఏ-4), మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని (ఏ-5), మాజీ మంత్రి విడదల రజని (ఏ-6)ని కూడా చేర్చి ఆ కేసులో సెక్షన్లను మార్చారు. తొలుత మ ృతురాలి సింగయ్య భార్య లూర్దుమేరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ 106(1) సెక్షన్ (నిర్లక్ష్యం కారణంగా మరణం) ప్రకారం కేసు నమోదు చేశారు. తాజాగా లభించిన ఆధారాల ప్రకారం బీఎన్ఎస్ సెక్షన్లు 105 (నేరపూరిత హత్య- ఉద్దేశపూర్వకంగా మరణానికి లేదా తీవ్ర గాయాలకు కారణమవడం), 49 నేరానికి (ప్రేరేపించడం) కింద మార్చారు. ఆదివారం రాత్రి గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠితో కలసి జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ ఈ వివరాలు వెల్లడించారు.




'పల్నాడు పర్యటనకు వెళ్తున్న క్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాలసాని కిరణ్‌కుమార్ పిలుపు మేరకు గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామానికి చెందిన చీలి సింగయ్య కూడా అక్కడకు వచ్చారు. సింగయ్య రోడ్డు పక్కన నిలబడి కారుపై పూలు చల్లేందుకు ప్రయత్నిస్తుండగా, వేగంగా వచ్చిన జగన్ కారు ఆయన్ను ఢీ కొట్టింది. ఆయన కింద పడిపోగా కారు ముందు చక్రం ఆయన మెడను తాకుతూ కొద్దిగా ముందుకు వెళ్లింది. పార్టీ కార్యకర్తలు పెద్దగా అరుస్తూ డ్రైవర్‌ను అప్రమత్తం చేసినా అతడు కొద్దిసేపు నిర్లక్ష్యంగానే కారును ముందుకు పోనిచ్చారు. దీంతో సింగయ్య పక్కటెముకలు విరిగి ఊపిరితిత్తుల్లో గుచ్చుకున్నాయి. అక్కడ గుమిగూడిన స్థానికులు, వైసీపీ కార్యకర్తలు పెద్దగా కేకలు వేసి డ్రైవర్‌ను హెచ్చరించడంతో కారును వెనక్కి నడిపి టైర్ కింద ఉన్న సింగయ్యను బయటకు తీశారు. కారు కింద సింగయ్య పడిన విషయం, కారు కింద నుంచి ఆయన్ను బయటకు తీసిన ద ృశ్యాలను డ్రైవర్‌తో పాటు కారులో ఉన్న వారంతా ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారం జగన్ ద ృష్టిలో కూడా ఉంది. అయినప్పటికీ వారు కనీసం కారు ఆపి కిందకు దిగడం గానీ, గాయపడిన సింగయ్యను పరిశీలించి ఆస్పత్రికి పంపడం గానీ చేయలేదు. ముందుకు వెళ్లిపోయారు. తర్వాత కొద్దిసేపటికే సింగయ్య మ ృతి చెందారు. జగన్ కాన్వాయ్‌లో కారు ఢీకొని సింగయ్య మరణించినట్లు వార్తలు వచ్చినప్పటికీ కేసు నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశంతో జగన్, కారులో ఉన్న మాజీ మంత్రులు, ఎంపీ తదితరులు మిన్నకుండిపోయారు. వాస్తవానికి పోలీసులు జగన్‌కు 11 వాహనాలతో కూడిన కాన్వాయ్‌తో పాటు అదనంగా మూడు వాహనాలకు మాత్రమే అనుమతించారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 50 వాహనాల్లో ఆయన తన అనుచరులు, నాయకులతో తాడేపల్లి నుంచి బలప్రదర్శనగా బయల్దేరారు. అంతేగాక ఎక్కడా వాహనాలను ఆపకూడదన్న నిబంధనను కూడా ఉల్లంఘించారు. తమ కారు కింద కార్యకర్త పడినట్లు చూసినప్పటికీ లోపల ఉన్న వారంతా ఉద్దేశపూరకంగానే మిన్నకుండిపోయారు. ఆ తర్వాత కూడా వాస్తవం చెప్పలేదు. చివరకు పోలీసులు ఆధారాలు సేకరించి వీడియో ద ృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ రోజు ఎవరెవరు కారులో ఉన్నారో వారంతా కూడా నిందితులేనని న్యాయసలహా మేరకు కేసు నమోదు చేశారు. త్వరలోనే వారిని అరెస్టు చేస్తారు' అని ఎస్పీ తెలిపారు.

# కదలక తప్పదు!

### - ఐదేళ్ల సర్వీసు పూర్తయిన సచివాలయ ఉద్యోగులకు బదిలీ
### - జిల్లాలో 3 వేల మందికిపైగా స్థానచలనం
### - సొంత మండలాల్లో నో పోస్టింగ్
### - ఈ నెల 30లోగా ప్రక్రియ పూర్తి
### - మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం




సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులను బదిలీ చేయనుంది. ఈ నెల 30లోగా ప్రక్రియను పూర్తిచేయాలని నిర?యించింది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. జిల్లాలో 626 సచివాలయాలు ఉన్నాయి. ఇందులో గ్రామ సచివాలయాలు 530, వార్డు సచివాలయాలు 96 ఉన్నాయి. వాటిలో 5,781 మంది వరకూ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో మూడో వంతు ఉద్యోగులకు స్థానచలనం జరగనుంది. ఈ లెక్కన జిల్లాలో 3 వేల మంది సచివాలయ ఉద్యోగులకు బదిలీ కానుంది. వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల బాధ్యతను మునిసిపల్ కమిషనర్లకు, గ్రామ సచివాలయ ఉద్యోగుల బదిలీ బాధ్యతను ఎంపీడీవోలు, జిల్లా పంచాయతీ అధికారులకు అప్పగించారు. ఇప్పటికే ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి? ఎవరెవరు ఎక్కడ పనిచేస్తున్నారు? సొంత మండలాల్లో పనిచేస్తున్నవారు ఎందరు? ఇలా అందరి సర్వీసులకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నారు. ఉద్యోగుల ఎంపిక సమయంలో జరిగిన విధంగానే.. ఇప్పుడు బదిలీల్లో కూడా ఉమ్మడి జిల్లాను ప్రాతిపదికగా తీసుకుంటున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది.

**రెండూ ఒకేసారి..** సచివాలయాల హేతుబద్ధీకరణతో పాటు బదిలీల ప్రక్రియ ఒకేసారి చేపట్టాలని ప్రభుత్వం చూస్తోంది. ఇప్పటికే జనాభాకు అనుగుణంగా సచివాలయాలకు కేటగిరీలను ఇచ్చారు. వీటి పరిధిలో ఆరుగురు నుంచి 8 మంది ఉద్యోగులు ఉంటారు. 31 మే 2025 నాటికి ఒకేచోట ఐదేళ్లు సర్వీసు పూర్తిచేసుకున్న ఉద్యోగికి తప్పనిసరిగా బదిలీ జరగనుంది. జూలై 10లోగా హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో ఉద్యోగుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. సొంత మండలాల్లో పోస్టింగ్ ఇవ్వరు. దంపతులిద్దరూ సచివాలయ ఉద్యోగులైతే ఒకే ప్రాంతంలో పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఓపెన్ హార్ట్ సర్జరీ, క్యాన్సర్, కిడ్నీ మార్పిడి, న్యూరో సర్జరీ, కారుణ్య నియామకాలు కింద ఉద్యోగాలు పొందిన వారు, 40 శాతానికి పైగా వైకల్యం పొందిన వారు, మానసిక దివ్యాంగులైన పిల్లలు ఉన్నవారు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లుగా పనిచేసిన వారికి మాత్రం బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కాగా, బదిలీల నేపథ్యంలో సచివాలయ ఉద్యోగులు సిఫారసు లేఖల కోసం ఎగబడుతున్నారు. స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు, నేతల సాయంతో ఎమ్మెల్యేలను కలుస్తున్నారు. వారికి నచ్చిన చోటకు బదిలీ చేయాలని కోరుతున్నారు. దీనిపై ఎమ్మెల్యేలు సైతం సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలుస్తోంది.

**పారదర్శకంగా బదిలీలు** సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మార్గదర్శకాలు సైతం జారీచేసింది. ఈ నెల 30లోగా ప్రక్రియ పూర్తికానుంది. సొంత మండలాల్లో పోస్టింగులు ఉండవు. పూర్తిగా పారదర్శకంగా ప్రక్రియ పూర్తిచేస్తాం.

## హైడ్రా అంటే కూల్చివేతలు జరిపే సంస్థ కాదు!: కమిషనర్ రంగనాథ్


### సొంతింటి కలను నిజం చేయడంలో బ్యాంకుల పాత్ర చాలా ముఖ్యమని హైడ్రా కమిషనర్
### ఇంటి రుణాలిచ్చే ముందు బ్యాంకర్లు అన్ని వివరాలు క్షుణ?ంగా పరిశీలించాలని సూచన
### హైడ్రా ఏర్పాటయ్యాక నిర్మించిన అక్రమ నిర్మాణాలను కచ్చితంగా తొలగిస్తామని హెచ్చరిక
### పర్యావరణ హితమైన నగరాభివృద్ధే హైడ్రా ప్రధాన లక్ష్యమని వెల్లడి
### హైదరాబాద్‌ను వరదల్లేని నగరంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ

గత ఏడాది జులై 19న హైడ్రా ఏర్పాటైందని, సంస్థ ఆవిరావేనికి ముందున్న నివాస ప్రాంతాలు, అనుమతులు పొంది నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల జోలికి వెళ్లబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అయితే, హైడ్రా ఏర్పాటైన తదుపరి చేపట్టిన అక్రమ నిర్మాణాలను మాత్రం కచ్చితంగా తొలగిస్తామని స్పష్టం చేశారు. హైడ్రా అంటే కేవలం కూల్చివేతలు జరిపే సంస్థ కాదని, పర్యావరణ అనుకూలమైన నగరాభివ ృద్ధికి తోడ్పాటును అందించే ఒక వ్యవస్థగా ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. సుస్థిరమైన వ్యాపార వాతావరణానికి హైడ్రా దోహదం చేస్తుందనే విషయాన్ని అందరూ గ్రహిస్తున్నారని అన్నారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యూయర్స్, రిజిస్టర్డ్ వాల్యూయర్స్ ఫౌండేషన్, ఐఓవీ హైదరాబాద్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'ట్రాన్స్‌ఫర్మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో సొంత ఇంటిని సమకూర్చుకోవాలనే ప్రతి ఒక్కరి ఆకాంక్ష నెరవేరడంలో బ్యాంకులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. గ ృహ రుణాలు మంజూరు చేసేటప్పుడు బ్యాంకర్లు అన్ని అంశాలను క్షుణ?ంగా పరిశీలించాలని ఆయన హితవు పలికారు. మోసపూరిత కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా ప్రజల సొంతింటి కలను సాకారం చేయడంలో స్థిరాస్తి వ్యాపార సంస్థలతో పాటు, ఆర్థిక సహాయం అందించే సంస్థలు కూడా సమాన బాధ్యత వహించాలని రంగనాథ్ స్పష్టం చేశారు. కొన్ని సందరాల్లో ఒక సర్వే నంబర్‌ను చూపించి, వేరొక ప్రదేశంలో నిర్మాణాలు చేపడుతున్న మోసాల పట్ల బ్యాంకర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తుల విలువలను నిర్ధారించే ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత, కచ్చితత్వాన్ని కాపాడటంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర ఎంతో కీలకమైందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థిరాస్తుల విలువలను అంచనా వేయడంలో క ృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం కూడా అంతే ముఖ్యమని రంగనాథ్ నొక్కి చెప్పారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించడం ద్వారా హైదరాబాద్‌ను వరద ముప్పులేని నగరంగా తీర్చిదిద్దడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట: షరతులతో బెయిల్ మంజూరు

హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. ఒక క్వారీ యజమానిని బెదిరించారన్న ఆరోపణలతో అరెస్టయిన ఆయనకు న్యాయస్థానం శనివారం షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. పోలీసులు ఆయన రిమాండ్ కోరగా, కోర్టు దానిని తిరస్కరించడం గమనార్హం. వివరాల్లోకి వెళితే, ఒక క్వారీ యజమాని పట్ల బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలపై పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అనంతరం, వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత కౌశిక్‌రెడ్డిని కాజీపేట రైల్వే కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. న్యాయస్థానంలో విచారణ సందరరేగా, కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది తమ వాదనలు వినిపించారు. అరెస్టుకు ముందు పోలీసులు చట్టప్రకారం 41ఏ నోటీసులు జారీ చేయలేదని, నిబంధనలకు విరుద్ధంగా అరెస్టు చేశారని కోర్టు ద ృష్టికి తీసుకెళ్లారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి, కౌశిక్ రెడ్డి రిమాండ్‌ను తిరస్కరిస్తూ, కొన్ని షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# టిడిపి పార్టీ అంటే





## టీడీపీ కోసం 25 సంవత్సరాలు తన వివాహాన్ని సైతం పక్కన పెట్టిన చౌదరి

## చంద్రబాబు, నారా లోకేష్ అంటే అమితమైన అభిమానం

# కాకర్ల రమేష్ చౌదరికి ప్రాణం





**విజయవాడ చీఫ్ బ్యూరో జూన్ 22 పల్లె వెలుగు** ఇతర పార్టీల నుండి ప్రత్యర్థుల నుంచి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నారు. పార్టీ కోసం చంద్రబాబు నాయుడు,లోకేష్ కోసం దేనికైనా సిద్ధం అనే మనస్తత్వం గల విద్యావేత్త దానగుణ హృదయుడు కుల మతాలకతీతంగా ఎవరైనా ఆపదలో కష్టాలు పడుతున్నారంటే నేనున్నానంటూ తనశక్తి కొలది సహాయం చేసే ఘన మనసుగల ఆజానుబాహుడు కాకర్ల రమేష్ చౌదరి, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం దొర్నిపాడు మండలం, బుర్రారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కాకర్ల రమేష్ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు, రమేష్ చౌదరి తన పెదనాన్న కాకర్ల లింగయ్య పెంచి పెద్ద చేశారు,విద్యాభ్యాసం గ్రామంలోని కొనసాగింది అనంతరం 2000 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసి బళ్లారిలో 2003లో లా చదివారు, అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలో న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలుపెట్టారు అలాగే స్వగ్రామంలో సామాజిక సేవ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. పేద ఎస్సీ బీసీ విద్యార్థులకు స్కూల్ ఫీజులు అయితేనేమి ఆటలు పోటీలు, పేదవారైనా మహిళలకు పెళ్లి కానుకగా వస్త్రాలు తాళిబొట్టు వగైరా వారికి పంపిణీ చేసేవారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో ఒక్కసారిగా రమేష్ చౌదరి పేరు మారుమ్రోగింది. జాతరైనా పండగలైనా సరే తనకు తోచిన విధంగా సహాయపడుతుంటాడు అలాగే రాజకీయంగా కూడా తన పెదనాన్న కాకర్లలింగయ్య ఆశీర్వాదంతో ముందడుగు వేశాడు. టిడిపి పార్టీ అన్నా చంద్రబాబు నాయుడు లోకేష్ అన్న అమితమైన అభిమానం చిన్నతనంలోనే చురుకైన వాడిగా పేరువొందాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దొర్నిపాడు మండలం కోయిలకుంట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండేది కాకలు తీరిన రాజకీయ నాయకుడు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యేకర్రా సుబ్బారెడ్డి కి ఆ నోట ఈ నోట చివరికి రమేష్ చౌదరి పేరు ఆయన దగ్గర ప్రస్తావన వచ్చింది, ఒకానొక దశలోకర్రా తన దగ్గరకు పిలిపించుకొని యువకుడువి ఉత్సాహవంతుడువి టిడిపి పార్టీలో చేరి పనిచేయాలని కోరగా స్పందించిన రమేష్ చౌదరి టిడిపి కోసం దేనికైనా సిద్ధమని ఆనాడే నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలంలో అందరిసహాయ సహకారాలతో నాడు జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజార్టీతో ఆయన గెలుపొందారు మండలంలో భారీ మెజార్టీ వచ్చింది. ఈ సందర్భంగా మండలంలోనే కాక జిల్లాలో నుంచి గుర్తింపు పొందారు. ఇలా జరుగుతున్న తరుణంలో గ్రామంలో ఆయన రాజకీయ ఎదుగులను చూసిన ఇతర పార్టీ నాయకులు ఓర్వలేక 2006లో బుర్రారెడ్డి పల్లెలో జరిగిన ఒక హత్య కేసులో 302ముద్దాయిగా ప్రత్యర్థులు ఆయనపేరు చేర్పించారు. అనంతరం 2009లో హత్య కేసులో ఆయన నిర్దోషిగా కోర్టు తీర్పు ఇచ్చింది. అప్పటి టిడిపి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ పనిచేసేవాడు,2009 నుండి పూర్తిగా టిడిపి పార్టీ క్రియాశీలకంగా పాల్గొన్నారు. మండలమే కాక అన్ని ప్రాంతాల నుండి టిడిపి కార్యకర్తల కోసం పార్టీ కోసం నిరంతరం కొనసాగుతూ ఉండడంతో సమయం లేక చదివినా చదువు లా,న్యాయవాది వృత్తి పక్కన పెట్టేశారు. టిడిపికి బలమైన నాయకుడిగా ఎదిగారు అలాగే మండలంలో ఒక బలమైన కమ్మ సామాజిక వర్గంలో మంచిపట్టున్న నాయకుడిగా కొనసాగుతున్నారు . మండలంలో కమ్మ సామాజికం అత్యధికంగా ఓటు బ్యాంకు ఉంది. వీరు ఆర్థికంగా బలమైన సామాజిక వర్గంగా మండలాన్ని శాసిస్తారు. అందులో చౌదరి సామాజిక వర్గాని శాసించే సత్తాగల నాయకుడిగా పేరువందారు. మండలంలోనే కాక నంద్యాల జిల్లాలో రమేష్ చౌదరికి బంధుత్వము అలాగే ఎస్సీ బీసీ సామాజిక వర్గాలు సపోర్టుగా ఉన్నాయి. అందులో భాగంగానే 2020 పంచాయతీ ఎన్నికల్లో ఎవరి సహాయ సహకారాలు లేకున్నా బుర్రారెడ్డి పల్లె గ్రామంలో తనకు సంబంధించిన ఇండిపెండెంట్ అభ్యర్థి( టిడిపి పార్టీకి చెందిన వ్యక్తి)ని సునాయాసంగా మంచి మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించారు. అప్పుడు బుర్రారెడ్డి పల్లె నుండి అటు సీఎం చంద్రబాబు నాయుడు వరకు ఆయన పేరు వినిపించింది. 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలో కలిసినప్పుడు ప్రత్యేకంగా ఆహ్వానించి పార్టీకి మీ సేవలు అవసరమని2019 వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీకి ఇంకా మీ అవసరం ఉందని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే ఆనాడే రమేష్ చౌదరి చెప్పారని ఆయన మాటకు కట్టుబడి పార్టీకి అంకితమై పార్టీకి ఎవరు అండలేకున్నా మాజీ ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం మాట తప్పకుండా పార్టీ సేవలో మునిగిపోయారు. పార్టీ కష్టాల్లో ఉన్న కూడా పార్టీని నమ్ముకొని ముందుకు సాగారు. ఒకానొక దశలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అన్యాయంగా వైకాపా ప్రభుత్వం అరెస్టు చేయడంపై తను నిరాహార దీక్ష చేస్తుంటే పోలీసులు దీక్షను భగ్నం చేశారు. కొన్ని కేసులు కూడా పెట్టారు. కేసులు గీసులకు భయపడకుండా తన ప్రయాణంలో ముందుకు సాగారు. 2023 పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గం నుండి ఆళ్లగడ్డ నియోజకవర్గంవరకు ఆయన వెంటే నడిచారు, దొర్నిపాడు మండలంలో 5 కిలోమీటర్ల మేర కనీవినీ ఎరుగని రీతిలో పాదయాత్రను దగ్గరుండి తన సొంత సొమ్ము లక్షలాదిరూపాయలు ఖర్చుపెట్టి భారీ కటౌట్లు గజమాలతో నారా లోకేష్ బాబుకు ఘన స్వాగతం పలికి పాదయాత్రను జయప్రదం చేశారు. ఒక మండల స్థాయిలో జన సమూహాన్ని చూసి ఒకింత ఆశ్చర్యచక్తులయ్యారు నారా లోకేష్,ఈ సందర్భంగా శభాష్ రమేష్ చౌదరి అంటూ చౌదరి భుజం తట్టారు. చంద్రబాబు నాయుడు ఆళ్లగడ్డ పర్యటన నిమిత్తం దొర్నిపాడు మండలమే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా జన సమీకరణ చేసి భారీ బహిరంగ సభకు తోడ్పాటు అందించారు. 2024ఎన్నికలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆదేశాల మేరకు తనదైన శైలిలో పార్టీ విజయానికి పార్టీకి విధేయుడుగా కష్టపడి పని చేశారు. అప్పటినుండి ఒకరిపై ఆధారపడకుండా ఇప్పటివరకు పార్టీ కార్యక్రమాలు అయితేనేమి ఇతర కార్యక్రమాలు అయితేనేమి తన సొంత డబ్బుఖర్చు పెట్టి పనిచేసే స్వభావం గల వ్యక్తి రమేష్ చౌదరి, ఏపీ లో టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలో విజయోత్సవాలు జరిపించాడు. అమరావతిలో ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాదపూర్వ కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ రమేష్ చౌదరిని చూచి నిన్ను ఎప్పటికీ మర్చిపోము పార్టీ అధికారం లేని సమయంలో ఉన్న సమయంలో మీరు చూపిన విధేయతను పార్టీకి అంకితభావంతో పనిచేసిన, ఎప్పటికీ మర్చిపోము పార్టీకి మీరు కూడా ఒక పిల్లర్ లాంటివారని రమేష్ తో చెప్పినట్లు తెలిసింది సరే ఏది ఏమైనా ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కాకర్ల రమేష్ చౌదరికి అడుగడుగునా అన్యాయమే జరుగుతుందని ఇప్పటికైనా టిడిపి అధినేతలు గుర్తించి టిడిపి పార్టీకి 25 సంవత్సరాల నుండి అంకితభావంతో పనిచేసిన కాకర్ల రమేష్ చౌదరి లాంటి పిల్లర్ను వెన్నంటి ప్రోత్సామిచ్చి ప్రజా సేవ చేసే భాగ్యం కల్పిస్తే అటు రమేష్ చౌదరికి అలాగే నియోజకవర్గంలోని కమ్మ సామాజిక వర్గానికి న్యాయం చేసినట్లు అవుతుందని అనుకుంటున్నారు. ఇప్పటివరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గానికి ఎప్పుడు కూడా ఏ పదవి దక్కలేదని, కనీసం ఈ దఫా అయినా దొర్నిపాడు మండలానికి చెందిన ప్రజల మనిషి మంచి సహృదయుడు అందరిని అక్కున చేర్చుకునే మనస్తత్వం గల మృదుస్వభావి రమేష్ చౌదరి, టిడిపి పార్టీ కోసం కార్యకర్తల కోసం నేనున్నానంటూ ముందుకు వచ్చే కాకర్ల రమేష్ చౌదరి ఒకరని తమ సామాజిక వర్గానికి న్యాయం చేసినట్లు అలాగే దొర్నిపాడు మండలానికి టిడిపి పార్టీకి ఒక మంచి నాయకుడికి అవకాశం కల్పించినట్లు ఉంటుందని, నిస్వార్థపరుడు ప్రజా సేవ చేసే భాగ్యం కాకర్ల రమేష్ చౌదరికి కల్పిస్తే మంచిదనే భావన కార్యకర్తల్లో ఉంది.









# చంద్రబాబు సారధ్యంలో పార్టీ సారథులు సైనికుల్లా పనిచేయాలి

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు.. కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం మండలాలలో నూతన కమిటీలను ప్రకటించిన పరిశీలకులు...

కొత్తపేట చీఫ్ బ్యూరో జూన్ 22 పల్లె వెలుగు
కొత్తపేట నియోజక వర్గం ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు , రావులపాలెం మండలాల బూత్ కమిటీలు, యూనిట్ కమిటీలు, క్లస్టర్, గ్రామ కమిటీలు, మండల పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాలు ఎన్నిక ప్రక్రియ పార్టీ పరిశీలకుల సమక్షంలో జరిగిందినూతనంగా ఎంపికైన వారిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు... నూతనంగా ఎంపికైన పార్టీ సారథులు పార్టీ బాధ్యతలు సమర్ధవంతంగా పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందరరేగా ఆయన కోరారు ... కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, పెంకె వెంకటేష్, కొల్లాబత్తుల అప్పారావు, ఆత్రేయపురం మండల పరిశీలకులు సూదా బాబ్జి, కొత్తపేట మండల పరిశీలకులు యరగటపు బాబ్జి, ఆలమూరు మండల పరిశీలకులు చిట్టూరి శ్రీనివాస్, రావులపాలెం మండలం పరిశీలకులు మొల్లేటి శ్రీనివాస్ పాల్గొని పార్టీ నూతన సారధులను పరిచయం చేశారు.. ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కూసంపూడి రామక ృష?ంరాజు,ప్రధాన కార్యదర్శిగా గుడేల నాగేంద్ర, కొత్తపేట మండలం టీడీపీ అధ్యక్షుడు గా గనిశెట్టి వీరేష్, ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వర రావు, ఆలమూరు మండల టిడిపి అధ్యక్షుడు గా ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి గా సలాది నాగేశ్వరరావు రావులపాలెం మండలం టీడీపీ అధ్యక్షుడు గా కొప్పిశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జక్కంపూడి బాలాజీ ఎన్నికను పరిశీలకులు ప్రకటించారు... సమావేశంలో క్లస్టర్ ఇంచార్జిలు ముదునూరు వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కరటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కంఠం శెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కర్ రావు ,కముజు గంగాధర్ రావు, గుత్తుల పట్టాభి రామారావు , జక్కంపూడి వెంకటస్వామి, కాసా సాగర్, మాసాబత్తుల ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.




# మూలమలుపులే ప్రమాదాలకు ప్రధాన కారణం .

## భయాందోళనలో వాహనదారులు.. ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు.. రోడ్లకు ఇరువైపులా ఉన్న బొంత పొదల కొమ్మలను తియ్యాలి.. కన్నాయిగూడెం మండల బీఆర్ఎస్ యూత్ సీనియర్ నాయకులు దుర్గం రాజేష్




ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 22: తుపాకులగూడెం నుంచి ఏటూరునాగారం వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారిందని కన్నాయిగూడెం బీఆర్ఎస్ మండల యూత్ సీనియర్ నాయకులు దుర్గం రాజేష్ ఒక ప్రకటలో అన్నారు. కన్నాయిగూడెం మండలంగా ఏర్పాటు అయి సం"రాలు గడుస్తున్నా కన్నాయిగూడెం మండలంలో అభివృద్ధి లేకపోవడంతో మండల పరిసర గ్రామాల ప్రజలు ఎలాంటి పనుల కోసమైనా సబ్ డివిజన్ ఏటూరునాగారం వెళ్లవలసి వస్తుంది, ఎంతటి ఎమర్జెన్సీ అయినా ఈ రహదారిపైనే పోవాలి ఈ ప్రధాన రహదారి వెంట అన్నీ బొంత పొదలు దారి మీదకు వచ్చి ఆ బొంతచెట్లు, తీగలు వాహనదారులను ఇబ్బంది పెడుతున్నాయి. దీనికి తోడు ఈ రోడ్డు మొత్తం మూల మలుపులు ఉన్నాయి. వీటి వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించడం లేదు. దీని వల్ల ఎప్పుడు ప్రమాదాలు సంభవిస్తాయేనని ప్రజలు భయపడుతున్నారు. ఈ ప్రధాన రహదారికి ఇరువైపులా దట్టమైనబొంత బొంతచెట్లు ముళ్లపొదలు పిచ్చి మొక్కలు పెరిగి ప్రయాణికులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అసలే ఈ మార్గంలో మూల మలుపులు ఎక్కువగా ఉండగా, దీనికి తోడు ఆ మూలమలుపుల వద్ద పెద్ద పెద్ద బొంత చెట్లు, పొదలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా చేస్తున్నాయి భయంతో రాత్రిపగలు తిరుగుతుంటాం బొంత పొదల కారణంగా ప్రయాణం ప్రమాదకరంగా మారుతుంది. ప్రమాదం పొంచి ఉన్నపొద్దున పూట జాగ్రత్తగా వెళుతున్నాం, రాత్రి సమయంలో ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నాం. తదితర గ్రామాల నుండి ప్రజలు జిల్లా మరియు డివిజన్ కేంద్రాలకు వెళ్లాలంటే ఈ రహదారి గుండనే వెళ్లాలి వివిధ రకాల అవసరాలు, బ్యాంకు పనులను, మార్కెట్, నిత్యావసర సరుకులు ఇతరత్రా పనుల కోసం ఏ వస్తువు కావాలన్నా ఈ రోడ్డు నుంచే ప్రజలు జిల్లా మరియు సబ్ డివిజన్ కేంద్రాలకే వెళ్ల వలసి ఉంటుంది రాత్రి సమయంలో మాత్రం పరిస్థితులు చాలా దారుణంగా ఉంటున్నాయి. రోజూ ఇదే రోడ్డులో వాహనాలు నడుపుకుంటూ బొంత పొదలు, పిచ్చిమొక్కలు రోడ్డుపైకి వస్తున్న చెట్ల కొమ్మల కారణంగా రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయి. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. టూ వీలర్ మీద సాధారణ వేగంతో వెళుతున్నప్పుడు కూడా చిన్న ప్రమాదం జరిగినా ప్రాణాలు నష్టపోయేంత ప్రమాదకరంగా మారింది బొంత పొదలు తొలగిస్తే రాకపోకలు సురక్షితంగా ప్రజలు ప్రయాణాలు చేస్తారని అన్నారు మండలంలో ఇలాంటి పరిస్థితులు చాలా గ్రామాల రహదారులకు ఉన్నాయి. వెంటనే అధికారులు గ్రామాల్లోని అన్ని రోడ్ల మార్గాల్లో బొంత పొలాలను పిచ్చి మొక్కలను ముళ్ల పొదలను తొలగించి ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుని ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేయాలి. ఇప్పటికైనా ఆర్.అండ్ బీ అధికారులు స్పందించి బొంత పొదలు, పిచ్చి మొక్కలు తొలగిస్తే కన్నాయిగూడెం ప్రజలకు, ఆటో కార్మికులకు, వాహనదారులకు లాభదాయకంగా ఉంటుంది లేదంటే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.

# జగదంబా స్వీట్స్ వ్యాపారి 50 లక్షలకు టోకరా..?

# గిరిగిరి వ్యాపారులు విలవిల..!





ములుగు జిల్లా బ్యూరో:( పల్లె వెలుగు ) జూన్ 22: ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజస్థాన్ రాష్ట్రం నుంచి వలస వచ్చి గత 20 ఏళ్లుగా మండల కేంద్రంలో "జగదాంబ స్వీట్ హౌజ్" పేరుతో వ్యాపారం చేస్తున్న శంకర్ అనే వ్యక్తి, సుమారు రూ.50 లక్షల వరకు గిరిగిరి వడ్డీ వ్యాపారులను మోసం చేసి పరారైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం, శంకర్ స్థానికంగా విశ్వాసపాత్రుడిగా పేరుపొందుతూ స్వీట్ హోటల్ నడుపుతున్నాడు. ఈ క్రమంలో గిరిగిరిగా నగదు అవసరాలు ఉన్న వ్యాపారులనుంచి రోజువారీ వడ్డీపై డబ్బులు తీసుకుంటూ, సమయానికి చెల్లిస్తూ నమ్మకాన్ని పెంపొందించుకున్నాడు. అయితే, ఇటీవల హోటల్ విస్తరణ పేరుతో వరంగల్ నుంచి సామాగ్రి తెప్పిస్తానంటూ పలువురి నుంచి భారీగా డబ్బులు (అందిన సమాచారం మేరకు రూ.50 లక్షలకు పైగా) తీసుకున్నాడు. ఇదే సమయంలో తన భార్య, ముగ్గురు పిల్లలను వేసవి సెలవుల పేరుతో ముందుగానే రాజస్థాన్ పంపించాడు. పాఠశాలల నుంచి పిల్లల టీసీలు సైతం తీసుకొని ఎవరికీ అనుమానం రాకుండా ప్రణాళిక ప్రకారం స్థానాన్ని ఖాళీ చేశాడు. చివరి రోజు కూడా పలువురు వడ్డీ వ్యాపారుల నుంచి రూ.2 లక్షల వరకు నగదు తీసుకుని, హోటల్ , ఇంటికి తాళాలు వేసి ఎవరితో చెప్పకుండా అజ్ఞాతమయ్యాడు. ఈ పరిణామంతో నమ్మిన వ్యాపారులు తలలు పట్టుకుంటున్నారు. డబ్బు ఇచ్చినందుకు ఎలాంటి రశీదు లేదా లిఖిత పత్రాలు లేకపోవడంతో పోలీసులు వద్దకూ వెళ్లలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రస్తుతం శంకర్ వాస్తవంగా మోసం చేయాలని ఉద్దేశ్యంతో పరారయ్యాడా లేక కుటుంబ విషయాల కోసం రాజస్థాన్ వెళ్లాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కానీ అప్పులిచ్చిన గిరిగిరి, వడ్డీ వ్యాపారులందరూ మాత్రం ఆందోళనతో ఎదురుచూస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై అసత్య ఆరోపణలు సరికాదు

## కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మర్రి నరేష్



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 22: ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పై అసత్య ఆరోపణలు చేయడం సరైనది కాదని, తప్పుడు ఆరోపణ చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మర్రి నరేష్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా మర్రి నరేష్ మాట్లాడుతూ అర్హత కలిగిన పేదలందరికీ ఇళ్ల కలను దశలవారీగా నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం అని, అది నిరంతర ప్రక్రియ అని, వాటిపై తప్పుడు ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ములుగు జిల్లాకు 3500 ఇందిరమ్మ ఇల్లు తో పాటు అదనంగా 1500 ఇండ్లు పంపిణీ చేసిన ఘనత రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క దే అన్నారు. ములుగు నియోజకవర్గం అభివృద్ధికి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. కాటాపూర్ లో బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడారని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ఇసుక రవాణా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ క్వారీలు నడుస్తున్నాయని, ఇసుక రవాణా చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం పరితపించే మంత్రి సీతక్క పై, ప్రజా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదన్నారు. ప్రజా ప్రభుత్వం పై ఓరవలేక తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్







## సోమిరెడ్డికి ఆత్మీయ ఆహ్వానం పలికిన కొత్తపాలెం వాసులు శ్రీ చెన్నకేశవస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు చీఫ్ బ్యూరో జూన్ 22 పల్లె వెలుగు శ్రీ చెన్నకేశవస్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయ పునర్నిర్మాణ పనులను టీడీపీ సహకారంతో చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు ఏ ఊరికి వెళ్లినా ఆడబిడ్డలు ఆనందంగా ఉన్నారుతల్లికి వందనం నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయి ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా రూ.13 వేలు చొప్పున ప్రభుత్వం నిధులు జమ చేస్తోంది ఏదైన కారణంతో లబ్ధి చేకూరని వారికి జులై 5వ తేదీ నుంచి నిధులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందిఅర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ పథకం కూడా అమలు చేయబోతున్నాం కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందించబోతోంది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పథకం అమలుకానుంది దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా సామాజిక పింఛన్ రూ.4 వేలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ బీహార్ లో ఇప్పటి వరకు పింఛన్ గా ఇస్తున్నది రూ.400 మాత్రమే. త్వరలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రూ400 నుంచి రూ.700కి పెంచినట్లు ఈ రోజు వార్తల్లో చూశాం సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం కొత్త చరిత్ర సృష్టిస్తుంటే వైసీపీ, సాక్షి కడుపు మంటతో అల్లాడుతున్నాయి ఎవరు ఏమనుకున్నా పెట్టుబడులు, పరిశ్రమలతో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరగాలని, వృద్ధి రేటులో పెరుగుదల సాధించి అందరూ బాగుండాలని కోరుకుంటున్నాం

# ఖబర్దార్ పాడి కౌశిక్ రెడ్డి.. నీ వైఖరిని మార్చుకో...

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు- బైరెడ్డి.భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి.శ్రీనివాస్ వార్నింగ్

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 22 : గుండా రాజకీయాలు చేయాలని చూస్తే అంతు చూస్తాం.ఖ్ల నువ్వు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,మంత్రి సీతక్క ను విమర్శించే అంతటి నైతిక విలువలు నీకు లేవు.భార్య, పిల్లలను అడ్డు పెట్టుకొని శవయాత్ర చేస్తే అని ఏద్చి గెలిచినవు.నీకు వచ్చే ఎన్నికల్లో హుజురాబాద్ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారు.గుండాయిజం, రౌడీయిజం చేస్తూ, బ్లాక్మెయిల్ చేసే నువ్వు కూడా సీతక్క గురించి మాట్లాడుతావా.సీతక్క ప్రజా నాయకురాలు,ప్రజా సంక్షేమం కోసం పని చేసే మహోన్నత వ్యక్తి, అలాంటి నాయకురాలిని కావాలని విమర్శించడం సిగ్గు చేటు.నన్ను గెలిపించకపోతే చస్తా, నా శవయాత్ర అని హుజురాబాద్ ప్రజలను నమ్మించి, ఇప్పుడు దొరల కాళ్ళ కింద చెప్పు అయినవ కౌశిక్ రెడ్డి...కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన నయవంచకుడివి నీవు, నువ్వు కూడా సీతక్క గారి గురించి మాట్లాడడం సిగ్గు చేటు.ఇకనైనా బెదిరించడం, బ్లాక్మెయిల్ చేయడం, గుండయిజం చేయడం మానుకొని బుద్ధిగా నిన్ను నమ్ముకుని ఓట్లు వేసిన హుజురాబాద్ ప్రజల సంక్షేమం కోసం పని చేయి,ప్రజా సమస్యలపై పోరాటం చేయి, అంతే కానీ బి.ఆర్.ఎస్.పార్టీ దొరల దగ్గర ఊడిగం చేయకు.నిన్ను గెలిపించిన ప్రజల గురించి, ప్రజా సమస్య గురించి మాట్లాడు అంతే కానీ చిన్న దొర చేసిన అవినీతి, అక్రమాల గురించి కాదని హెచ్చరించారు.ఇకనైనా నీ తీరు మార్చుకో అని, రేవంత్ రెడ్డిని, సీతక్క ను విమర్శించే స్థాయి నీది కాదని గుర్తుంచుకో,,కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు సమానమే.తప్పు చేస్తే దాని పర్యావసానం రాజ్యాంగానికి లోబడే ఉంటుంది.అంతే కానీ, కేసీఆర్ దొర, కెటిఆర్ కొడుకు కేటీఆర్ చిన్న దొర అనే ముచ్చట్లు ప్రజా ప్రభుత్వంలో ఉండవు.రాజ్యాంగంలో అందరూ సమానమే అని గుర్తుంచుకో అని హెచ్చరించారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com